18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 01 జనవరి 2025 | పేజీలు 13

## ఓవైపు వరినాట్లు.. మరోవైపు పింఛన్ల పంపిణీలో పరిటాల సునీత

### గ్రామాల్లో ఇంటింటికీ.. వ్యవసాయ పొలాల్లో కూలీల వద్దకే పింఛన్లు

**క్యాలెండర్‌లో తేదీ మారక ముందే వేతనంలా పింఛన్ ఇస్తున్నాం**

**లబ్ధిదారుల కళ్లలో కనిపిస్తున్న ఆనందం అంతా ఇంతా కాదు**

**మాట ఇస్తే నిలబడే ప్రభుత్వం ఇది.. ఎమ్మెల్యే పరిటాల సునీత**

చెన్నై కొత్తపల్లి :(మేజర్ న్యూస్) : ఒక వైపు పచ్చని పొలాల మధ్య వరి నాట్లు.. ఇంకో వైపు కూలీల చేతిలో పింఛన్ డబ్బు పెడుతూ

మిగతా 4లో



### సంక్షేమం, అభివృద్ధి రెండింటిని

# సమంగా ముందుకు తీసుకెళ్తాం



**ఎక్కడికి వెళ్ళినా నా ఆలోచన నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉంటుంది**

**రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**వజ్రకరూరు మండలం రూపానాయక్ తాండాలో స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను పంపిణీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్**

ఉరవకొండ, మేజర్ న్యూస్ :

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమంగా ముందుకు తీసుకెళ్లడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మంగళవారం ఉరవకొండ నియోజకవర్గం పరిధి లోని వజ్రకరూరు మండలం రూపానాయక్ తాండా (వెంకటాంపల్లి పెద్ద తాండా) గ్రామంలో ఒకరోజు ముందుగానే లబ్ధిదారుల ఇంటి వద్దకే స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్‌ల సొమ్మును రాష్ట్ర ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని మంత్రి తనిఖీ చేశారు. పాలు తాగారా, భోజనం చేశారా అంటూ చిన్నారులతో మంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం గ్రామంలో పెన్షన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామమంతా పర్యటిస్తూ గ్రామంలో రోడ్డుపై నీటి ప్రవాహం ఉండడంతో ఎందుకిలా రోడ్డుపై నీరు ప్రవహిస్తోందని ప్రజలను అడిగి

03



04

**లేపాక్షి ఆలయంలో పర్యాటకులు ఇబ్బంది పడకుండా ఎన్నో కార్యక్రమాలు**

ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్









# దిగ్విజయీభవ..

**పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి ఉద్యోగాలు సాధించండి.**

**ఉపాధ్యాయ శిక్షణార్థులకు కాలవ దీవెన**

రాయదుర్గం, మేజర్ న్యూస్:

శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరూ పోటీ పరీక్షల్లో తమ ప్రతిభతో ఉత్తీర్ణులై ఉద్యోగులుగా చూడాలన్నదే నా ఆకాంక్ష అని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గంలో గత రెండు నెలలుగా నిర్వహిస్తున్న ఉచిత డీఎస్సీ శిక్షణ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా శిక్షార్థులకు ఆయన సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన అభ్యర్థులనుద్దేశించి మాట్లాడుతూ.. కోచింగ్ సెంటర్ ఆరంభంలో మన విద్యార్థులు చక్కగా

02



## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీర్ మహమ్మద్ జహీర్ అస్లాం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పులకుర్తి పంచాయతీలో పంచాయతీరాజ్ సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ మహమ్మద్ జహీర్ అస్లాం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకుడు మొండి నాగరాజు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని సోమలాపురం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకుడు, మొండి నాగరాజు సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఒకరోజు ముందుగానే ఇవ్వడంతో తమకు సంతోషం అయిందని లబ్ధిదారులు తమతో ప్రస్తావించినట్లు నాగరాజు చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అశ్విని, అంబిక , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి స్కూల్‌లో న్యూ ఇయర్ వేడుకలు




**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో న్యూ ఇయర్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండ్ శ్రీధర్ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులు అందరితో కలిసి ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ న్యూ ఇయర్‌లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనకు ఉగాదికి కొత్త సంవత్సరం ప్రారంభమవుతుందని తెలిపారు.

## నేడు కసాపురానికి పాదయాత్ర

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** నేడు ఆంజనేయ స్వామి వేషధారణలో కసాపురంకు పాదయాత్రగా వెళ్తున్నట్లు ముత్యాల గంగరాజు తెలిపారు. ఉదయం 7 గంటల కు కొట్టాలలోని శ్రీ ముత్యాలమ్మవ్వ ఆలయం నుండి గుంతకల్ లోని హనుమాన్ సర్కిల్ మీదుగా రాతి గుండు మోసుకుని పయనం సాగిస్తున్నట్లు ముత్యాల గంగరాజు తెలిపారు. ఈ పాదయాత్రకు భక్తులు విరివిగా పాల్గొని కసాపురం ఆంజనేయ స్వామి, ముత్యాలమ్మవ్వ కృపకు పాత్రులు కావాలని ఒక ప్రకటనలు తెలిపారు.

## పింఛన్లు పంపిణీ చేసిన కూడేరు మండల తెదేపా నాయకులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలో మండల టిడిపి నాయకులు మంగళవారం పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూడేరు మండల నాయకులు మాట్లాడుతూ ఎలిఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా సామజిక పెన్షన్ లో భాగంగా పయ్యావుల కేశవ్ మరియు పయ్యావుల శీనప్ప, శ్రీధర్ చౌదరి ఆదేశాలతో అనంతపురం జిల్లా, ఉరవకొండ నియోజకవర్గం, కూడేరులో భర్త చనిపోయిన 15 రోజులకే భార్యకు పింఛన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పింఛన్ తీసుకున్న పింఛన్‌దారులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు జయప్రకాష్ గౌడ్, కూడేరు సర్పంచ్ మీరు లలితమ్మ, బాటా వెంకటేశు, బొమ్మయ్య, సన్నీరప్ప నారాయణస్వామి, నీళ్ల శివ, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

### - రూరల్ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకునూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా హద్దుమీరి ప్రవర్తిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని,మద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మరియు సెక్షన్ 144 సి.ఆర్.పి.సి. అమలులో ఉన్నందున బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమిగూడటం నిషేధం. ఆరుబయట ప్రదేశాలలో డి.జె.లు మరియు ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదని తెలిపారు. మద్యం సేవించి రోడ్లపై వాహనములు నడుపరాదు, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు. గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు చేయరాదన్నారు. డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకలు వేస్తూ వాహనాలపై తిరగ రాదన్నారు. డిసెంబర్ 31వ తేదీన రాత్రి టౌన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో గస్తీ ముమ్మరంగా ఉంటుందన్నారు **ప్రత్యేక హెచ్చరిక:-** మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హోరెత్తించడటం, బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్ధులకు, చిన్న పిల్లలకు, రోగులకు, ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొనబడును. అధిక మత్తు వల్ల విచక్షణ కోల్పోయి దుర్మార్గపు పనులు చేసే అవకాశం ఉంది. అలాగే ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా. ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడును. తల్లిదండ్రులు ఈవిషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా రూరల్ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తెలిపారు.

# అర్హులందరికీ పింఛన్లు



**గుత్తి, మేజర్ న్యూస్ :** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సామాజిక పించన్లు ప్రభుత్వం అందజేస్తున్నట్లు ప్రభుత్వ అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాసులు (చికెన్ శీనా) పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ నేతృత్వంలో మంగళవారం గు పట్టణంలోని 10వ సచివాలయంలో పరిధిలోని 21వ వార్డులో ఎన్టీఆర్ బరోసా పించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం కట్టబడి ఉందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా కాకుండా టీడీపీ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి ప్రజలకు సంక్షేమం అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వో సుధాకర్ రెడ్డి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయీభవ..

▸▸ మొదటి పేజీ తరువాయి

శిక్షణ తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సంకల్పం పూనానన్నారు. తన ఆశలకు అనుగుణంగా విద్యార్థులు రెండు నెలలు ప్రతిభ కనపరిచా రన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన శిక్షకులు వారి విజ్ఞానాన్ని మీకు ధారపోసి ఉత్తమ అభ్యర్థులు గా తీర్చిదిద్దటానికి వారి వంతు ప్రయత్నం చేశారన్నారు. ఈ కేంద్రాన్ని సక్రమంగా నడపడంలో అయుబ్, ఇక్బాల్ లు ఎంతో చొరవ తీసుకొని సొంత పనిలా నిర్వర్తించారన్నారు. అలాగే మధ్యాహ్న భోజనం అందించడంలో బండి కృష్ణమూర్తి, శివ, శీన, జిలాన్, బసవరాజు, బసప్ప తదితరులు కృషి చేశారన్నారు. ఇంతమంది సహాయ, సహకారాలతో శిక్షణ తీసుకొన్న ప్రతి అభ్యర్థి తప్పక పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఉపాధ్యాయులుగా మీ మేధస్సు సమాజానికి ఉపయోగపడాలని కాంక్షించారు. రాబోయే పోటీ పరీక్షల్లో కనీసం 50శాతం మందైనా ఉద్యోగాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు. అభ్యర్థులు తమ మనసును ఆధీనంలో ఉంచుకోగలిగితేనే ఉత్తమ వ్యక్తులుగా సమాజంలో గౌరవం, గుర్తింపు అందుకుంటారన్నారు. భావోద్వేగాలకు ప్రభావితం కాకుండా మంచిమార్గంలో నడుచుకోవాల న్నారు. మంచి నడవడిక, విజ్ఞానం తో జీవితంలో రాణిస్తూ పది మందికి ఉపయోగపడతారని ఆకాంక్షిస్తూ విజయీభవ అంటూ దీవించారు.

# టిడిపిలోకి వైసిపి ఎంపీపీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల వైఎస్ఆర్సిపి ఎంపీపీ సి పెద్దన్న మంగళవారం కౌకుంట్ల గ్రామంలో ఆర్థిక మంత్రి స్వగృహంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో టిడిపి పార్టీలోకి చేరడం జరిగింది. మంత్రి ఎంపీపీ పెద్దన్నను టిడిపి పార్టీ కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఎంపీపీ పెద్దన్న వైఎస్ఆర్సిపి పార్టీకి రాజీనామా చేసి టిడిపి పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రైతులు కంది కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

### ఉండబండ, చీకుల గురకి గ్రామాల్లో పొలం పిలుస్తోంది




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులను ఆదుకోవడంలో భాగంగా ప్రభుత్వం కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రకటించిన మద్దతు దొరకే కంది దిగుబడులను కొనుగోలు చేస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య తెలిపారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని విడపనకల్ మండలం ఉండ బండ, చీకుల గురికి గ్రామాల్లో వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు కంది కొనుగోలు కేంద్రాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా మార్కెట్ క్వింటాల్ రూ.7550ల మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఏపీ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయంలో పండిస్తున్న కూరగాయలు, చిరుధాన్యాల పంట పొలాలను రైతులతో కలిసి ఏవో హెచ్ పిన్నయ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి పొందే చిరుధాన్యాల సాగుకు రైతులు సమాయత్తం కావాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉండబండ, చీకల గురికి రైతులు హెచ్. పి వన్నూరు, హెచ్ పి మహారాజు, ఏపీ సీ. ఎన్. ఎఫ్ డి తులసి నాయక్, సంధ్య, సుధాకర్, శంకరమ్మ, ఉండబండ ఎంపీఈవో ఎం లక్ష్మన్న, చీకల గురికి గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం లక్ష్మన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024వ సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపి వేసి 2025 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆమె ఆకాంక్షించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తమ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులకు చిన్న విజ్ఞప్తి చేశారు. పండ్లు, పూలహారాలు,బొకేలు, శాలువాలు తీసుకొని రాకూడదని మనవి చేశారు. వాటికి బదులుగా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ లను తీసుకవస్తే అవి పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమంగా ముందుకు తీసుకెళ్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి

తెలుసుకుని, వెంటనే డ్రైనేజీ నిర్మాణానికోసం ఎన్ఆర్ఈజీఎస్ కింద ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పూర్తికాగా, క్యూరింగ్ పూర్తి అయినా రోడ్డుపై మట్టి ఎత్తిన తర్వాతే బిల్లులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం గ్రామంలోని బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలు, నమ్మకంతో ఏర్పడిందన్నారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి మంచి విజయాన్ని ప్రజలు అందించారని, ఇలాంటి విజయం అందించేందుకు 30 ఏళ్లు పట్టిందన్నారు. రాష్ట్రానికి మంత్రి అయినా ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి తాను కూలీగానే పనిచేస్తానని మరోసారి స్పష్టం చేశారు. అధికారం ప్రజలకు ఉపయోగపడే ఆయుధం కావాలన్నారు. గత ప్రభుత్వం అప్పుల కుంపటి ఇచ్చిపోయారని, దానిని సరి చేసేందుకు ఉదయం, రాత్రి కూడా పనిచేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా చాలా కష్టపడి పని చేస్తున్నారన్నారు. రైతులు, యువకులు, మహిళలు, ప్రజలు తమ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వారి ఆశలు నెరవేర్చేలా పనిచేస్తున్నామన్నారు. రాయలసీమకు నీళ్లు వస్తే తప్ప భవిష్యత్తులో అభివృద్ధి జరగదని భావించి నీటిని తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తుందని, రోడ్లు బాగుంటే అభివృద్ధి బాగుంటుందని, ప్రతి రోడ్డుని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చేందుకు హంద్రీనీవా కాలువపై స్పష్టమైన ప్రకటన చేయబోతున్నామన్నారు. 30 ఏళ్లుగా రాజకీయంగా ఉరవకొండ



నియోజకవర్గం నన్ను ఆదుకుందని, దానిని తాను మరువనని, తాను ఎక్కడికి వెళ్ళినా నా ఆలోచన నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉంటుందన్నారు. ప్రతి పల్లెను, గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, తాగు, సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించడంతోపాటు చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉరవకొండ నియోజకవర్గంలో కొద్ది రోజుల కింద జాబ్ మేళా పెట్టామన్నారు. రూపా నాయక్ తాండా గ్రామంలో పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసం చాలామంది అర్జీలు పెట్టుకున్నారని, అందరికీ ఉపయోగపడేలా, సౌకర్యవతంగా ఉండేలా స్థలాలు అందిస్తామని, ఇక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కూడా సాయం చేస్తుందని, ఇందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి మరియు ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ అదిశేష నాయుడు, ఎంపిపి రమాదేవి, సర్పంచ్ కొర్ర శివాజీ, వెంకటాంపల్లి సర్పంచ్ కమలమ్మ, ఎంపీడీవో బి.రవి ప్రసాద్, ఈవోఆర్డి దామోదర్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు ఉమామహేశ్వర్ రెడ్డి, లీలేష్ రావు, దామనాయక్, గన్నేనాయక్, బాలునాయక్, హనుమేష్, సర్వేయర్ వంశీ, పంచాయతీ సెక్రెటరీ మురళీమోహన్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగికి పెన్షన్ పంపిణీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ప్రభుత్వం వృద్ధులకు, వికలాంగులకు, వితంతులకు ప్రతి నెల ఒకటో తేదీన ఏ గ్రామంలో ఉన్నవారికి ఆ గ్రామంలో పెన్షన్లను సచివాలయ ఉద్యోగస్తులచే పంపిణీ చేయడం జరుగుతుంది. అయితే మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామానికి చెందిన ఎర్రప్ప అనారోగ్య సమస్యలతో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స చేయించుకుంటున్నాడని తెలుసుకున్న అధికారులు, నాయకులు మంత్రి పయ్యావుల సోదరుల చొరవతో గ్రామ టిడిపి నాయకులు, సచివాలయ డిజిటల్ అధికారి జగదీష్ కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి పోయి అనారోగ్యంతో ఉన్న ఎర్రప్పకు పెన్షన్ అందజేయడం జరిగింది. పెన్షన్ అందుకున్న వ్యక్తి అధికారులకు, టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దబ్బర లక్ష్మీనారాయణ, మహేష్, రాజు, రఘురాములు, అశోక్ పాల్గొన్నారు.

## నూతన మండల బీజేపి అధ్యక్షుడిగా మ్యాస్ నాగరాజు ఎన్నిక



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో కూడేరు బిజెపి మండలాధ్యక్షుడిగా మ్యాస్ నాగరాజును ఎన్నుకొని నియమించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కొనకొండ్ల రాజేష్ హాజరయ్యారు. సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ బలోపేతం చేయాలని సూచిస్తూ అధ్యక్షునిగా ఎన్నికైన నాగరాజుకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో మండల మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు, సీనియర్ నాయకులు మలోబులు, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు కురుగుంట మనోహర్, జిల్లా కిసాన్ మోర్చా సభ్యులు రామాంజనేయులు, మహిళా బిజెపి కార్యకర్త అనసూయమ్మ, బొంబాయి ఓబులేసు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు వెంకటేష్ నాయక్, ఎస్సీ మోర్చా నాయకులు శ్రీనివాస్, బోయ కిషోర్, సుధాకర్ బాబు,జెన్నేరాజ్ కుమార్, జెన్నే రామంజి పాల్గొన్నారు.

## వైఎస్ఇఎస్ సంస్థలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ టి జయన్న విద్యార్థుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గత సంవత్సరం చేదు జ్ఞాపకాలును వదిలేసి నూతన సంవత్సర కొత్త ఆలోచనలు కొత్త ఆశయాలతో ముందుకు వెళ్ళాలని సూచించారు. అనంతరం డిగ్రీ విద్యార్థులు కూడా ప్రసంగిస్తూ కొత్త సంవత్సరం కొత్త అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులందరు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొని ఉత్సాహంగా పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడుదాం.. ప్రాణాలను కాపాడుకుందాం..

### పోలీసులకు, పాత్రికేయులకు హెల్మెట్లు పంపిణీలో డీఎస్పి రవిబాబు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను ఉపయోగించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని రాయదుర్గం అర్బన్ పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి రవి బాబు సూచించారు. అర్బన్ సీఐ జయ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు మరియు పాత్రికేయులకు మంగళవారం ఆయన ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో హెల్మెట్ వాడకంపై స్థానిక విలేకరులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. హెల్మెట్ ను వాడకపోవడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురైన వారి కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. ఒక్క క్షణం తన కుటుంబ సభ్యులను మరియు ఇంటి వద్ద ఎదురు చూసే తల్లి దండ్రులు , భార్యా ,పిల్లలను గుర్తుకు తెచ్చుకుని రోడ్డు నిబంధనలను అనుసరించి వాహనాలు నడిపితే 90 శాతం ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ వాడలన్నారు. కార్లలో ప్రయాణించే వారు విధిగా సీటుబెల్టును ఉపయోగించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నూతన సంవత్సరం ప్రారంభం నుంచి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ అందించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు, పోలీసులు సమన్వయంతో పోలీస్ స్టేషన్ నుండి హెల్మెట్లను ధరించి నినాదాలు చేస్తూ వినాయక సర్కిల్ వరకు ,అక్కడి నుండి తిరిగి పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పాత్రికేయులు , పోలీసులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసాపెన్షన్లు పంపిణీలో భాగంగా బెలుగుప్ప మండలం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సచివాలయ సిబ్బంది సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా 5,707 పెన్షన్లకు గాను 5308 పంపిణీ చేయడం జరిగిందని 93.01 శాతం పెన్షన్లు పంపిణీ అయిందని, మిగిలిన పెన్షన్లు రేపు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు.

## గుజిరి షాపులో అగ్ని ప్రమాదం





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని కళ్యా ణదుర్గం బైపాస్ రోడ్డులో ఉన్న గుజురింగ్ షాపులో మంగళవారం ఉదయం భారీ ఎత్తున అగ్ని ప్రమా దం చోటుచేసుకుంది. గుజిరి లో ఉన్న గ్యాస్ లీక్ అవ్వడంతో ఒక్కసారిగా మంటలు చలిరేగాయి. భారీగా అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో గమనించిన స్థానికులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారాన్ని అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదానికి గ్యాస్ లీక్ అవ్వడమే కారణం అంటూ వారు తేల్చి చెప్పారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన రథానికి రూ.1,010,16 విరాళం



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆపిలేపల్లి బొబ్బిళ్ళకుంట వీరాంజనేయ స్వామి నూతన రథ నిర్మాణానికి మందలపల్లికి చెందిన మఠం తిమ్మక్క ఆమె కుమారులు పెద్దప్పయ్య, భీమ్మప్ప, ఒకలక్షవేయి పదహారు రూపాయలు విరాళంగా అందించినట్లు సర్పంచ్ హోసినాబి ఆథావులా తెలిపారు.

## ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం



**గుత్తి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలుగుదేశం పార్టీ జిల్లా అద్యుక్షులు వెంకటశివుడు యాధవ్, గుత్తి టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ అన్నారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని 19వ వార్డు లో మునిసిపల్ కమీషనర్ జబ్బర్ మియా అధ్యక్షతన జిల్లా అద్యుక్షులు వెంకట శివుడు యాదవ్, గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాలనీలో ఇంటి యాజమాని చనిపోయి నెల తిరగకముందే భార్యకు పించను అందజేసిన ఘనత టిడిపి ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా వృద్దులకు, వితంతువులకు దివ్వాంగులకు సామాజిక పించను ఎంతో అండగా ఉంటుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో పించన్లు కోసం లబ్దిదారులు ఎదరు చూడాల్సిన పరిస్థితి కాని కూటమి ప్రభుత్వంలో 31వ తేది నాడు సూర్యుడు ఉదయించక ముందే నాయకులు, ఆధికారులు ఇంటింటికి పించన్లు అందజేస్తున్నారంటే చంద్రబాబునాయడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు యంకే చౌదరి, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, ప్రతాప్, యంపిటిసి జింకల నారాయణ స్వామి, టీడీపీ నాయకులు రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ వేణుగోపాల్, రంగస్వామి, పవన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురము ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

### జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం 2025 అందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని.. ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజలకు, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వంగా ప్రజల్లో మన్ననలు పొందుతుండడం శుభపరిణామం అన్నారు. ప్రజా శ్రేయస్సే పరమావధిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తమ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో నూతన లక్ష్యాలను ఏర్పరచుకొని ఓవైపు ప్రజలకు సేవ చేస్తూనే మరోవైపు జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని జనసైనికులకు టీ.సీ.వరుణ్ పిలుపునిచ్చారు.

## ఎర్రగుడి గ్రామంలో పౌరహక్కులపై అవగాహన సదస్సు

### పాల్గొన్న తహాశీల్దార్ షర్మిల, ఎస్ఐ శివ




బెలుగుప్ప, మేజర్ న్యూస్: మండలంలోని ఎర్రగుడి గ్రామంలో ఆర్డిటి పాఠశాల నందు మంగళవారం తహసిల్దార్ షర్మిల, ఎస్సై శివ ఆధ్వర్యంలో పౌర హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించారు, అనంతరం అధికారులు మాట్లాడుతూ పౌర హక్కుల మీద ప్రతి ఒక్కరు అవగాహన ఏర్పరచుకోవాలని, పౌర హక్కుల చట్టం 1964 జూలై 2న అమలు లోకి వచ్చిందన్నారు, పౌర హక్కుల ముఖ్య ఉద్దేశం జాతి, రంగు, మతము, లింగం ఆధారంగా వివక్షను నిషేధించడానికి ఈ చట్టం పనిచేస్తుందన్నారు. అలాగే యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని అలాంటి బాల్యవివాహాలు చేసిన వారికి చట్టరీత్యా చర్యలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్వో వెన్నెల, టిడిపి నాయకులు దబ్బర లక్ష్మీనారాయణ, శివరామకృష్ణ, ఏర్రిసామి, రాజు, చిరంజీవి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయంలో పర్యాటకులు ఇబ్బంది పడకుండా ఎన్నో కార్యక్రమాలు

### ఆలయ కమిటీ చైర్మన్ రమా నందన్



లేపాక్షి, మేజర్ న్యూస్ : స్థానిక లేపాక్షి ఆలయంలో పర్యాటకులను దృష్టిలో పెట్టుకుని నూతన సంవత్సర వేడుకల్లో టూరిజం స్థలం కావడంతో ఇతర దేశాల నుంచి రాష్ట్రాల నుంచి వచ్చే పర్యటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ రమా నందన్ తెలిపారు. శ్రీ దుర్గా పాపనేశ్వర వీరభద్ర స్వాములు దర్శనాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని, పర్యాట కులు వేల సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉన్నందున దేవాలయంలో వాలంటీర్లతో సేవలు అందించడం జరుగుతుందన్నారు. శ్రీ దుర్గా పాపనేశ్వర వీరభద్ర స్వాములు దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనం చేయిస్తామన్నారు. దేవాలయం ఆవరణంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు ఇబ్బంది కాకుండా తూర్పు ద్వారం ద్వారా ప్రత్యేక దర్శనం కల్పిస్తామని, నూతన సంవత్సరం సందర్భంగా దేవాల యంలో పర్యాటకులకు తీర్థప్రసాలతో పాటు అన్నదానం ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయం సమీపంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, పర్యాటకులకు భక్తులకు ఏదైనా సమాచారం కోసం ఇబ్బంది పడకుండా దేవదాయ శాఖ అధికారులతో ఆలయ సమీపంలో సమాచార కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రత్యేకంగా దేవాలయంలో పలుచోట్ల తాగునీటి వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామా నందన్ స్వామి ప్రత్యేక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఉరవకొండ నియోజకవర్గంలో..

# వైసిపికి బిగ్ షాక్

### కుటుంబ సభ్యులతో సహా ముగ్గురు జడ్పిటిసి సభ్యులు తెదేపాలో చేరిక

**బెలుగుప్ప మండల పరిషత్ అధ్యక్షులు, విడపనకల్లు మండల వైకాపా అధ్యక్షులు తెదేపా గూటికి**

**ప్రణాళిక, శాసనసభ వ్యవహారాలు, వాణిజ్య, ఆర్థిక వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమక్షంలో పెద్ద ఎత్తున వైసీపీ నుంచి తెదేపాలోకి చేరికలు**

**ఇండియా కూటమి అభివృద్ధి చూసి అధికార పార్టీ వైపు అడుగులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : నియోజకవర్గంలో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. మంగళవారం మండలంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్వగృహంలో వైకాపా ప్రజా ప్రతినిధులతో పాటు ప్రధాన నాయకులు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వారికి సాదర స్వాగతం పలికి పసుపు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులతోపాటు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు తెదేపాలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారిలో విడపనకల్ జడ్పిటిసి సభ్యులు హనుమంతు, విడపనకల్ పార్టీ మండల అధ్యక్షులు బసన్న, వజ్రకరూర్ జెడ్పిటిసి సభ్యురాలు వశికేరి తేజస్విని, ఆమె భర్త వశికేరి రమేష్, కూడేరు జడ్పిటిసి సభ్యురాలు అశ్విని, ఆమె భర్త తుప్పటి హరీష్, బెలుగుప్ప మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పెద్దన్న ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు నాయకులు వివరించారు. ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గాన్ని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో పయ్యావుల నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు చెప్పారు. నాయకులతోపాటు పెద్ద ఎత్తున వైకాపా కార్యకర్తలు, మంత్రి కేశవ్ సమక్షంలో తెదేపా లో చేరారు. నియోజకవర్గాన్ని అందరి సహకారంతో సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పిలుపునిచ్చారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో వైయస్ జగన్ అరాచక, నియంతృత్వ ధోరణి ప్రదర్శించారని, రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసినట్లు విమర్శించారు. గత ఐదేళ్ల వైకాపా పాలనతో ప్రస్తుతం ఆరు నెలల కూటమిపాలనను పోల్చుకుంటే ఎంత మాత్రము పొంతన కుదరడం లేదని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రం భవిష్యత్తులో అభివృద్ధి వైపు దూసుకుపోతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓవైపు వరినాట్లు..
## మరోవైపు పింఛన్ల పంపిణీలో పరిటాల సునీత

▸▸ మొదటి పేజీ తరువాయి



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత గడిపారు. రాప్తాడు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో జరిగిన పింఛన్ల పంపిణీలో ఆమె స్వయంగా పాల్గొన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం హరియాన్ చెరువు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది కలసి నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేశారు. అనంతరం రామగిరి మండల కేంద్రంలో వ్యవసాయ పొలాల్లోకి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అక్కడ మహిళలు వరినాట్లు వేస్తుండటంతో వారితో కలసి మడిలో దిగారు. కూలీలతో వరినాట్లు వేస్తూ సందడిగా గడిపారు. పింఛన్ దారులైన రైతు కూలీలకు పింఛన్లు అందజేశారు. ప్రతి నెల ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇస్తున్నారా.. ఎవరైనా సచివాలయంకి వచ్చి తీసుకెళ్లాలని చెబుతున్నారా.. ఇలాంటి అంశాల గురించి లబ్ధిదారులతో అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటవ తేదిన ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్నారని వారు తెలిపారు. తాము పింఛన్ల కోసం ఎదురు చూడాల్సిన రోజులు పోయాయని..చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత వేతనంలా పింఛన్లు అందుతున్నాయని లబ్ధిదారులు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కృష్ణమ్మ నీటితో వ్యవసాయ పొలాలు పులకిస్తున్నాయని... అలాంటి చోటికి వచ్చి నిరుపేద కూలీలకు పింఛన్లు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఏదైనా మాట ఇస్తే అది నిలబెట్టుకునే ప్రభుత్వం ఇది అన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో కీలకమైన పింఛన్ల పెంపు తొలి నెలలో అమలు చేశామన్నారు. గతంలో లాగా పార్టీలు చూసి పింఛన్లు ఇవ్వడం లేదని.. అర్హత ఉంటే ఎవరికైనా పింఛన్లు ఇస్తున్నామని చెప్పారు. ఎవరైనా మహిళలు భర్తను కోల్పోతే అదే నెల నుంచి వితంతు పింఛన్ ఇస్తున్నామన్నారు. తమ ప్రభుత్వ పనితీరు మీద వైసీపీ నాయకులు సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదని.. ప్రజల్లో కనిపిస్తున్న ఆనందమే మా పనితీరుకి అద్దం పడుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.... ఈ కార్యక్రమానికి గుర్రం శ్రీనివాసులు పూజారి అక్కులప్ప గోరంట్ల రామంజి వై సురేష్ వైట్క నాగరాజు పూజారి అనిల్ బెస్త మనోహర్ గోరంట్ల రామంజి క్రాంతి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెలుగుప్పలో సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం బెలుగుప్ప ప్రభుత్వ కార్యాలయంలో కొనసాగింది. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ షర్మిల సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ శివ చేతులమీదుగా సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో లక్ష్మీనారాయణ చేతుల మీదుగా సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వంకి వారధిగా నేటి దినపత్రిక సూర్యవార్తలు ప్రచురించడం హర్షనీయమని, నేటి దినపత్రిక సూర్య భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏవో దామోదరయ్య, డిటి సురేఖ, జూనియర్ అసిస్టెంట్ రమణమూర్తి, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున, పోలీసులు జనార్ధన్, నాగభూషణ, విఆర్వోలు రమేష్ స్వామి, ఎర్రి స్వామి, ఈశ్వర్ రెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలో నూటికి రెండు, మూడు మార్కులు రావడం ఏంటి?

## – జనవరి 2న పేరెంట్స్ మీటింగ్ పిలిచిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు – ఇది ఆదర్శ పాఠశాలేనా?

**అగళి మేజర్ న్యూస్:** స్థానిక ఆదర్శ పాఠశాలను మంగళవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్లో మొత్తం 150 మంది విద్యార్థులు చదువుతుండగా ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలో నూటికి రెండు, మూడు మార్కులు రావడం పై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఆదర్శ పాఠశాలే నా. ఇక్కడ ఇలాంటి చదువుల మా పిల్లలకు వద్దు అంటూ విద్యాబోధనపై మార్పు తీసుకురావాలని కళాశాల లెక్చరర్ లను మరియు మండల విద్యాధికారుల పనితీరుపై వారు మండిపడ్డారు. జనవరి 2వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు విద్యార్థుల పేరెంట్స్ తో సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రిన్సిపల్ జాఫర్ ను ఆదేశించారు. ఈ సమావేశానికి మేము హాజరవుతున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా ఉండాలని మెనూ ప్రకారం వడ్డించాలని తెలిపారు. హాస్టల్ కు కారు వెళ్లే అవకాశం లేదని రోడ్డు బాగాలేదని బురద



ఉందని తెలుగుదేశం నాయకులు తెలపడంతో కొంత దూరం వెళ్లి కారు దిగి నడుచుకుంటూ హాస్టల్ కు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ చేరుకున్నారు. ఇంటర్లో విద్యార్థులకు చాలా తక్కువ మార్కులు వస్తుండడం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపాల్ జాఫర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్,కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్విండో అధ్యక్షుడు శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, మాజీ సర్పంచ్ రవికుమార్, రమేష్ మంజునాథ్, సౌఖత్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురము అర్బన్, రూరల్ గ్రామ పంచాయతీల్లో 96.67శాతం పింఛన్ల పంపిణీ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము అర్బన్, రూరల్ మండలంలోని 35 గ్రామ పంచాయితీల పరిధిలో తొలిరోజే (మంగళవారం) 96.67శాతం ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను పంపిణి చేసినట్లు అనంతపురము ఎంపీడీవో దివాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 వృద్ధులు, వికలాంగులు, వితంతవులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు పంపిణి చేయాల్సిన ఫించన్ సొమ్మును ఒకరోజు ముందు డిసెంబర్ 31 పంపిణి చేపట్టిందన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనంతపురము అర్బన్, రూరల్ పరిధిలోని 35 గ్రామ సచివాలయాల పరిధిలో మొత్తం 17,586 మంది ఫించన్‌దారులు ఉండగా సాయంత్రం 5 గంటల వరకు 16,925 మంది ఫించన్‌దారుల ఇళ్ల వద్దకే సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది వెళ్లి ఫించన్ సొమ్ము పంపిణి చేశారని ఎంపీడీవో తెలిపారు. మిగిలిపోయిన 661 మంది ఫించన్‌దారులకు నేడు (జనవరి1)న ఫించన్ సొమ్ము పంపిణి చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31, జనవరి 1 తేదీలల్లో ఫించన్ తీసుకోని అర్హులకు ఫిబ్రవరి నెలలో రెండు నెలల ఫించన్ మంజూరు అవుతుందని ఎంపీడీవో తెలిపారు.

# 'సూర్య' దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి, ఎంపీ





గోరంట్ల మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య 2025 సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ,జౌళిశాఖ మంత్రి సవితమ్మ, హిందూపురము ఎంపీ బికె పార్థసారధిలు మంగళవారం తమ కార్యాలయాల్లో వేర్వేరుగా టిడిపి నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ, ఎంపీ పార్థసారథిలు వేర్వేరుగా మాట్లాడుతూ బడుగుల వర్గాల ప్రజల హక్కుల కోసం చేస్తున్న పోరాటాలకు సూర్యదినపత్రిక ఎంతో అండగా నిలుస్తోందన్నారు. మరో వైపు ప్రభుత్వం అధికారులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ.... ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలోనూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించడంలోనూ సూర్యదినపత్రిక ప్రత్యేక ముద్ర వేసుకుందని కొనియాడారు. సూర్యదినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ అద్భుంతంగా ఉందని ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎంపీ సూర్యదినపత్రిక యాజమన్యానికి, పాత్రికేయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలకృష్ణ చౌదరి ,ఉత్తమ రెడ్డి ,మాజీ సర్పంచ్ లు నరేష్ ,నీడిమామిడి రావినాయక్,హరీష్ రెడ్డి ,వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప ,మండల ప్రధాన కార్యదర్శి అశ్వార్థరెడ్డి, సూర్యదినపత్రిక విలేకరి వెంకటేష్ పాల్గొన్నారు.

# ముందురోజే పింఛన్ల పంపిణీ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం...టిడిపి నాయకులు

శింగనమల,మేజర్ న్యూస్ : ప్రతినెల 1వ తేదిన అందించాల్సిన ఫించన్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకరోజు ముందుగానే ప్రజలకు అందిస్తుండటం సంతోషకరమని టిడిపి నాయకులు మాసుల చంద్రమోహన్, డీలర్ సత్యనారాయణ రాయల్ ,జడేజా తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదినే ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించి ఫించన్ దారుల ముఖంలో ఒక రోజు ముందుగానే నూతన సంవత్సర సంతోషం చూడడం సంతోషకరమని తెలియజేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు శింగనమలలో అవ్వ,తాతలకు పింఛన్లు అందజేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జడేజా,ఫక్రుద్దీన్, బెస్త పాపన్న, రిటైడ్ ఆర్మీ జిలాన్,మాసూల ప్రకాష్,బోయ రాము, సచివాలయ సిబ్బంది జయశ్రీ పాల్గొన్నారు.



# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కుటుంబం..



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండల పరిధిలో గల జిల్లడగుంట ఆంజనేయస్వామి, భక్తరపల్లి లక్ష్మీనరసింహస్వామి, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిం చడం జరిగినది. ఈ పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగినది వీరికి ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వార్ల ఆశీర్వాదంతో పాదాల వద్ద ఉంచిన పట్టు వస్త్రాలను తిప్పేస్వామి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుపైన సీసీ రోడ్డు వేస్తాం..

# పార్టీ ఆఫీసుల వద్ద.. సొంత స్థలాల్లోనైనా సీసీ రోడ్డు వేస్తాం

### – నలుగురు చూసి నవ్విపోదురు గాక మాకేంటీ – మురుగు కాలువలను ముంచేస్తూ సిసి రోడ్లు వేస్తాం

### – ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తాం.. మమ్మల్ని అడిగేవారు ఎవరు?





**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్మాణంలో ఎన్నో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే అధికారులు రోజు కూడా కళ్లారా చూస్తూ పోతున్న చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కొంతమంది అధికారులు దగ్గరుండి కొన్ని పార్టీ ఆఫీసుల వద్ద అంతకంటే ముఖ్యంగా ప్రధాన రోడ్డు అందులో మురుగు కాలువ కోసం విడిచిన స్థలంలోను సీసీ రోడ్లమీద సీసీ రోడ్లు వేయడంతో పాటు మరుగు కాలువల మీద సీసీ రోడ్లు వేస్తూ చోద్యం చూస్తున్నారు. ఈ పనులను చూసిన ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. గ్రామంలోని తహశీల్దార్ కార్యాలయం పోస్టాఫీస్ మధ్యలో గల ఓరహదారి గతంలోనే సీసీ రోడ్డు వేసినట్లు గ్రామస్థులు తెలియజేస్తున్న అధికారులు మాత్రం గతంలో ఇక్కడ సీసీ రోడ్డు లేకపోవడంతోనే సీసీ రోడ్డు వేశామని తెలియజేస్తున్నారు.ప్రజలు మాత్రం సీసీ రోడ్డుపై సీసీ రోడ్డు వేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. ఇదే గ్రామంలోనే సీసీ రోడ్లు లేని రహదారులు ఎన్నో ఉన్నాయి. మరి వాటికి రోడ్లు వేయకుండా రోడ్డుపై రోడ్డు ఎందుకు వేస్తున్నారని కొంతమంది ఆలోచనలో పడ్డారు. ఇలా వేయమనీ ఎవరు ఆదేశించారో అని అందరు ఆలోచనలో పడ్డారు.వేసిన రోడ్లు కూడా సిమెంట్ కంకర ఇట్లే రాలిపోతుంది.నాసిరకం పనులు చేస్తున్న అధికారులు దగ్గరుండి ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థంకావడం లేదని శింగనమల ప్రజలు ఆరోపిస్తున్నారు.సీసీ రోడ్ల నిర్మాణం గురించి ఎది ఎమైనా మేము చేసే పనులు నలుగురు చూసీ నవ్విపోదురు గాక మాకేంటి అన్న చందనంలా తయారయింది.

# విధి నిర్వహణలో ఏడి రసూల్ సేవలు మరువలేనివి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అబ్దుల్ రసూల్ సేవలు మరువలేనివని అని వక్తలు కొనియాడారు. మంగళవారం నగరంలో బుడ్డప్ప నగర్ లో ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం లో ఏడి అబ్దుల్ రసూల్ పదవి విరమణ సన్మాన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు శాఖల జిల్లా అధికారులు, దివ్యాంగులు, హిజ్రాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ.... అబ్దుల్ రసూల్ కింది స్థాయి ఉద్యోగి గా ఉద్యోగం చేరి విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ, ఉత్తమ అవార్డులు అందుకుంటూ అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతి పొందారని, దాదాపు 39 సంవత్సరాలు సర్వీసులో బాగా పనిచేసి మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. అబ్దుల్ రసూల్ గొప్ప మానవతావాది ఎవరికి హాని చేయని వ్యక్తి.ఆయన పదవీ విరమణ పొందిన తర్వాత ఆయు ఆరోగ్యాలతో కుటుంబ వా సభ్యులతో కలిసి జీవించాలని కోరారు. అనంతరం ఏడి అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ..... నేను నా 39 ఏళ్ల సర్వీసులో బాగా పనిచేశానని, అందుకు గుర్తింపుగా పది ఉత్తమ అవార్డులు అందుకున్నానన్నారు. తన సర్వీసులో తనకు సహకరించిన జిల్లా కలెక్టర్లకు, ఇతర శాఖల జిల్లా అధికారులకు, ప్రజా సంఘాల నాయకులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామచంద్ర రెడ్డి, అగ్రికల్చర్ జెడి ఉమా మహేశ్వరమ్మ ఆల్ ఇండియా రేడియో స్టేషన్



డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, చేనేత జౌళి శాఖ ఏడి బసవరాజు, ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ నుండి రజిత, హౌసింగ్ పీడీ శైలజ, డిస్టిక్ ఆర్టికల్చర్ ఆఫీసర్ నరసింహ, ఏపీ ఎంఐపి పిడి రఘునాథరెడ్డి,, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరెడ్డి, డివిఈవో వెంకటరమణ నాయక్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ లక్ష్మీనరసయ్య, డిసిఓ ఉదయశ్రీ, బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కన్వీనర్ సంగీత కుమారి , జిల్లా గ్రంధాలయ సెక్రెటరీ రమ, డిపిఆర్ఓ గురుస్వామి, ఐసిడిఎస్ కూడేరు ప్రాజెక్టు సిడిపిఓ శ్రీదేవి, విహెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్నతో పాటు పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, దివ్యాంగులు, బందరీలు, తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవస్వామి

# ఆలయంలో సోమవతి అమావాస్య పూజలు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న కాలభైరవస్వామి ఆలయంలో సోమవతి అమావాస్య పూజా కార్యక్రమాలు రెండు రోజుల పాటు వైభవంగా సాగాయి. కూష్మాండ దీపోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. అమావాస్య సందర్భంగా ఆలయంలో పూజారి ధనుంజయ్ ఆచారి దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి ఉత్సవ మూర్తికి భక్తులచే అభిషేకాలు చేయించారు. సాయంత్రం ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. పట్టణంతో పాటు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, దీపోత్సవంలో పాల్గొన్నారు. భైరవుని ఎదుట గుమ్మడికాయ పై దీపాలు వెలిగించారు. పూజల అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం చేపట్టారు. స్వామి ఎదుట ఉంచి పూజించిన కంకణాలను పూజారి ధనుంజయ్ ఆచారి భక్తులకు అందజేశారు.



సోమవతి అమావాస్యా హిందూ ధర్మంలో ఒక ముఖ్యమైన రోజు అని పూజారి ధనుంజయ ఆచారి తెలిపారు. అమావాస్య రోజు స్వామి ఎదుట ఉంచి, పూజించిన బూడిద, గుమ్మడికాయలు ఇంటికి, కొబ్బరి కాయలు ఇంటి లోపల కడితే నర దిష్టి, ఇతర దిష్టి దోషాలు తొలగి అంతా మంచి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహశీల్దారు, సిఐ

గోరంట్ల, మేజర్ న్యూస్ : నేటిదినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహశీల్దారు మారుతిప్రసాద్, సిఐ బోయశేఖర్ లు ఆవిష్కరించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో సిఐ బోయ శేఖర్ చేతుల మీదుగా సూర్య పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సూర్య పాఠకులకు, యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు మారుతిప్రసాద్ చేతులమీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయాలను నిర్భయంగా వెల్లడించడంలో సూర్య పత్రిక ముందు వరుసలో ఉంటుందని, అలాగే ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకురావడానికి సూర్య పత్రిక ఎల్లవేళల సిద్ధంగా





ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాబు, ఆర్ఐ సోమశేఖర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు బాలకృష్ణ చౌదరి, పచ్చ అశోక్, హరి, వృషభదేవుడు, బొబ్బిలి రామ్మోహన్, చాంద్ బాష, ప్రకాశ్, శ్రీనివాసులు, సురేశ్, విఆర్వోలు అశోక్‌కుమార్, అనిల్‌కుమార్, చంద్రకళ, నాగరాజురావు, కంప్యూటర్ ఆపరేటర్స్ రంగనాథం, సాయితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులకు అండగా ఉంటాం

-ఐహెచ్ఆర్‌పిసి ఏసీబీఐ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ హెచ్ ఎం డి ముజాహిద్ నుంచి అపాయింట్మెంట్ లెటర్స్ అందుకున్న వాల్మీకి నరేష్, చంద్రమౌళి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : మానవ హక్కులు వాటి విధులకు తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా వాల్మీకి నరేష్, ఏసీబీఐ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ క్రైమ్ ఇన్ఫర్మేషన్ సెల్ మరియు చంద్రమౌళి ఏసీబీఐ స్టేట్ సెక్రెటరీ క్రైమ్ ఇన్ఫర్మేషన్ సెల్ ఎంపికై ఏసీబీఐ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ హెచ్ఎండి ముజాహిద్ నుంచి మంగళవారం రోజు అనంతపూర్ లోని సెంట్రల్ ఆఫీస్ లో అపాయింట్మెంట్ లెటర్స్ ఐడి కార్డును తీసుకున్నట్లు వారు తెలియజేశారు. మాపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు మా విధుల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరిస్తామని ఇరువురు పేర్కొన్నారు. తమ ఎంపికకు సహకరించిన కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ హెచ్ఎండి ముజాహిద్, డాక్టర్ షేక్ పరాష్ షోయబ్ రహ్మాన్, డాక్టర్ షేక్ సుహేల్, డాక్టర్ ప్రశాంతి చౌదరి, అడ్వకేట్ డాక్టర్ జూలూరు సుమలత, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ పిఆర్ఓ ఆర్టిఐ చింతారామణ, ఏసీబీఐ సభ్యులకు, తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

రామగిరి మేజర్ న్యూస్: మండ కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మకు వెంకటేశ్వర స్వామికి మంగళవారం ఆలయ 'నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా అంకరించారు. ముత్యాలప్ప అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించి భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే ఆయంలో భకులు అమ్మ వారి కీర్తనతో భజను సాగించారు.



## విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

- ఏఐటీయూసీ నాయకులు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని విద్యుత్ శాఖ ఏడికి విద్యుత్ మీటర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, నాయకులు రమణ, బాబావలి, జగదీష్ కుమార్, బాలశివలు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒకటే విస్మీమ్లో రెండు పనులు చేయడం వల్ల చెడ్డ విరుద్ధమని తెలిపారు. అదేవిధంగా సబ్ స్టేషన్ ఆపరేటర్ గా పనిచేస్తూ మీటర్ రీడింగ్ తీస్తున్న ముగ్గురు వ్యక్తులకు మీటర్ రీడింగ్ నుంచి తీసివేయాలని వారు కోరారు. తీసివేయకపోతే జనవరి 5న మీటర్ రీడర్స్ సమ్మెకు సిద్ధం కావాలని తెలిపారు.

## షెడ్యూల్ కులాల సర్వే గడువు పొడిగింపు

-శివరంగ ప్రసాద్

చెన్నె కొత్తపల్లి, మేజర్ న్యూస్ మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో శివ రంగ ప్రసాద్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల కుల సర్వే మరియు సామాజిక ఆడిట్ చేయుటకు అభ్యంతరాలు స్వీకరించడానికి అనేక కుల సంఘాల ప్రతినిధులు కాలం పొడిగించమని విజ్ఞప్తి మేరకు గతంలో ఇచ్చిన గడువు డిసెంబర్ 31 నుండి జనవరి ఏడో తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ జారీ చేసింది అభ్యంతరాలు స్వీకరించడానికి గడుపుతున్నట్లు సత్యసాయి జిల్లా జిల్లా షెడ్యూల్ కులాలు సంక్షేమ మరియు సాధికారత అధికారి శివరంగ ప్రసాద్ తెలియజేశారు ప్రజలు అభ్యంతరాలు ఉంటే స్వీకరించుటకు డిసెంబర్ 26 నుండి జనవరి 7 వరకు, స్వీకరించిన అభ్యంతరాలను ఆన్లైన్లో మరియు డేటా యొక్క ధ్రువీకరణకు డిసెంబర్ 26 నుండి జనవరి 11 వరకు, గ్రామ మరియు వార్డ్ సచివాలయాల్లో తుది కులాల సర్వే డేటా ప్రచురణ కొరకు జనవరి 17 వరకు ఉంటుందని తెలియజేశారు.

## ఎమ్మెల్యేను కలసిన నూతన ఎంపీడీవో

రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండల నూతన ఎంపిడిఓ గా బాధ్యతలు తీసుకున్న పి.చంద్రమౌళి మంగళవారం వెంకటాపు రంలోని నివాసంలో, రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ , ధర్మవరం టీడీపీ ఇంచార్జి శ్రీ పరిటాల శ్రీరామ్ పాటు మండల టీడీపీ నాయకులను గౌరవపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా చూడడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలని సునీతమ్మ , శ్రీరామ్ సూచించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పరంధా మయాదవ్, మాదాపురం శంకర్, మండల కన్వీనర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయి "విజ్ఞానశాస్త్ర ప్రదర్శన"

చెన్నె కొత్తపల్లి మేజర్ న్యూస్ మండల కేంద్రంలో మంగళవారం జిల్లా ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి సైన్స్ పరిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ప్రసన్నకుమార్ నాయుడు హాజరయ్యారు . ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ సైన్స్ పరిజ్ఞానం సమాజానికి ఎంతో ఉపయోగకరమని, అలాగే విద్యార్థులు దుష్పలితాలకు దూరంగా ఉండాలని విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## బిజెపి మండల అధ్యక్షుడిగా కేశ పవన్

రొద్దం, మేజర్ న్యూస్ : రొద్దం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఎన్నికలలో నూతన అధ్యక్షుడుగా కేశ పవన్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కి ఎల్లవేళలా వెన్నంటు ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు,శ్రేయోభిలాషులకు కే ఈ పవన్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నీరు గంటి వేణుగోపాల్, తోగట రవిశంకర్, తిప్పే స్వామి, నారాయణరెడ్డి, గంగాధరప్ప, మనోహర్, మహాదేవ్, అశ్వత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజు, ప్రకాష్ సురేష్, నరసింహులు, రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన సీఐ

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ కళాశాలలో చదువుతున్న భార్గవి అనే విద్యార్థినికి, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేనందున, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ నాగేంద్రప్రసాద్ తన వంతుగా రూ.4వేలు సహాయాన్ని అందించారు. ఈ పైకమును డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ముషలి రెడ్డికి అందజేశారు. అనంతరం ఆ విద్యార్థిని సిఐకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## సజావుగా పెన్షన్ పంపిణీ

- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణములో పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని పలు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పెన్షన్ పంపిణీ తీరును వారు పరిశీలించారు. అనంతరం నేరుగా పెన్షన్ దారులతో మాట్లాడి, ఒకరోజు ముందుగానే ఈ పెన్షన్ కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగిందని వారు ప్రజలతో తెలియజేశారు. పెన్షన్ పంపిణీ చేసే అధికారులకు ఎటువంటి డబ్బు ఇవ్వరాదని, అలా ఎక్కడైనా జరిగితే నా దృష్టికి తీసుకొని వస్తే చర్యలు గైకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ విజయభాస్కర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ..



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర పట్టణ పరిధిలో గల చీపులేటి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చీపులేటి గ్రామంలో ఉదయం ఆరు గంటలకే సచివాలయ సిబ్బంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేశారు. పెన్షన్ అందుకున్న అవ్వ తాతలు ఇవ్వవలసిన సమయానికి ఒకరోజు ముందుగానే పెన్షన్ అందించడంతో ఆనందం వ్యక్తం చేస్తూఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి మరియు టిడిపి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కాపు రామచంద్రారెడ్డి అభిమానులకు ముఖ్య విజ్ఞప్తి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుక శుభ సందర్భంగా రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అభిమానులకు ముఖ్య విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం పట్టణంలోనే వారి పాత కార్యాలయం ప్రాంగణం నందు బుధవారం ఉదయం 10 గంటల నుంచి నియోజకవర్గ ప్రజలకు, కాపు అభిమానులకు, శ్రేయోభిలాషులకు, స్నేహితులకు, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటున్నట్లు ఆయన కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదలైంది. ఈ సందర్భంగా నియోజవర్గ ప్రజల కు అందుబాటులో ఉంటారని వారి కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెల్లడించారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా దేవర రామమోహన్ ఏకగ్రీవ ఎన్నిక



తాడిమరి ,మేజర్ న్యూస్: తాడిమర్రి బిజెపి మండల అధ్యక్షునిగా దేవర రామమోహన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కేంద్రంలోని స్థానిక వీరభద్ర స్వామి దేవాలయం ప్రాంగణంలో మంత్రి పిఏ హరీష్ ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షుడు ఎన్నిక నిర్వహించారు .ఇందులో బిజెపి కార్యవర్గం సభ్యులు దేవర రామ మోహన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవర రామ మోహన్ మాట్లాడుతూ ఈ మండల అధ్యక్ష పదవి నాకు మరింత బాధ్యతను పెంచిం దని నేను గతంలో కంటే మెరుగ్గా పనిచేసే అందరిని కలుపుకొని సమన్వయంతో పార్టీ బలోపేతం చేయడానికి ప్రజా సమస్యలను పరిష్కారంలో ను అదే విధంగా మండల అభివృద్ధి తోడ్పాటుకు ముందుండి కష్టపడి పని చేస్తానని ఈ సందర్భంగా నాకు అవకాశం ఇచ్చిన బిజెపి నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కాటిమయ్య జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, చిలకొండయ్యపల్లి నాగార్జున, మర్రి మేకలపల్లి నారాయణస్వామి, పోతులయ్య, శ్రీనివాసులు, చంద్ర రాజశేఖర్నా యుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి యువ నాయకుడు దినేష్ రెడ్డి బిజెపిలో చేరిక

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గం వైసీపీ యువ నాయకుడు దినేష్ రెడ్డి మరియు ఆయన మిత్రబృందం వైసిపిని వీడి బిజెపి పార్టీలో చేరడం జరిగింది.అనంతపురం నగరంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు.ఈ సందర్భంగా దినేష్ రెడ్డి మాట్లాడుతూ పీఎం నరేంద్ర మోడీ నాయకత్వం దేశరక్షణకు,అభివృద్ధికి ఎంతో అవసరమని తెలియజేశారు. ఆయన పరిపాలన నచ్చి ఆయన అడుగుజాడల్లో నడవాలని అంకితభావంతో పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన రోజు అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎంతో సంతోషకరమని తెలిపారు. ఆయన నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయడంతో పాటు శింగనమల నియోజకవర్గంలో బిజెపి మరింత బలం చేకూర్చే విధంగా బాధ్యత తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ కన్వీనర్ లలిత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కొనకొండ్ల రాజేష్,శింగనమల మండల అధ్యక్షుడు ఓబిరెడ్డి,బిజెపి నాయకులు పాల్గొన్నారు.



### ఏపీయూడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో

## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీకు సన్మానం



**మడకశిర,మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో మంగళవారం ఏపీయూడబ్ల్యూజే డివిజన్ యూనియన్ అధ్యక్షులు కాపు రామాంజనేయులు ,గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు , జిల్లా ఏపీయూడబ్ల్యూజే నాయకులు డాక్టర్ ఆంజనేయులు. గంగాధర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును , మాజీ ఎమ్మెల్సీ గుండుమలను ఘనంగా సన్మానించారు. తొలుతగా వారికి యూనియన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు , సభ్యులు అందరూ కలిసి వారికీ శాలువ కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏపీడబ్ల్యూజె యూ లో నూతనంగా అధ్యక్షులు పదవి చెపట్టిన కాపు రామాంజినేయులు , యూనియన్ సభ్యులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ట్రెజరర్ లోకేష్, 'ప్రధాన కార్యదర్శి హనుమంతరావు,. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హరీష్,'ఉపాధ్యక్షులు రాజగోపాల్, నాగరాజు, హనుమంత రాయప్ప, . షబ్బీర్, 'ఇర్ఫాన్, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, నరసింహమూర్తి, శివ,హరీష్, చంద్రశేఖర్ రెడ్డి, .నవీన్, జగన్నాథ్ ,నాగరాజు,నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల షెడ్ ధ్వంసం.. కేసు నమోదు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇనగలూరు రెవెన్యూ గ్రామ పరిధిలో కొత్త రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మించిన ఆవు ల షెడ్డు ను ధ్వంసం చేసినట్లు, అందుకు సంబంధించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు మేరకు ఇనగలూరు గ్రామానికి చెందిన చలపతి నాయుడు, వెంకట రమణ, కదిరికి చెందిన యాసిన్ సాబ్, కి తనకు చెందిన1,35 భూమిని వారు ఆయనకు అమ్మి నారు. అనంతరం కదిరికి చెందిన విజయభారతి 2014 లో యాసిబ్ సాబ్ నుండి ఈమె కొనుగోలు చేసినట్లు చెప్పారు. అయితే విజయభారతి తాను కొనుగోలు చేసుకున్న భూమిలో ఆవులు షెడ్డును నిర్మించుకుంది. ఇనగలూరు కి చెందిన చలపతి నాయుడు జెసిబి తో షెడ్డును, అక్కడున్న సామాగ్రిని ధ్వంసం చేసినట్లు విజయ భారతి ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు చలపతి నాయుడు పై కేసు నమోదు చేసి, జెసిబి సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం విజయభారతి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ. చలపతి నాయుడు, మేము కొనుగోలు చేసిన భూమి విషయంలో తరచుగా మాకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఇత నీ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

## భవిష్యత్ అవసరాల కోసం కేటాయించిన స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

**– తహసిల్దార్ నారాయణ స్వామి**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రభుత్వ, ప్రజా భవిష్యత్తు అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని ఆక్రమించిన, అనుమతి లేని నిర్మాణాలు చేపట్టిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల తాసిల్దార్ నారాయణస్వామి తెలిపారు. స్థానిక కేజీబీవీ పాఠశాల సమీపాన గుంజేపల్లె రెవెన్యూ పొలం పరిధిలోని సర్వే నెంబర్లు 826, 119 0-1, 1190-3 లలోని ప్రభుత్వ భూములను గతంలో మినీ స్టేడియం, ఇంటి నిర్మాణాల కొరకు కేటాయించడం జరిగిందని, పై తెలిపిన సర్వే నెంబర్లలో భూమిలో ఇంటి పట్టా పొందిన వారు, పట్టాలు పొందని వారు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జనవరి ఒకటో తేదీ నుంచి భూమిలో ఎవరైనా నిర్మాణాలను, ఆక్రమించడానికి ప్రయత్నించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## షెడ్యూల్డ్ కులాల సర్వే పూర్తి కోసం గడువు పొడిగింపు



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్ కులాల యొక్క కుల సర్వే మరియు సామాజిక ఆడిట్ చేయుటకు జి ఓ ఎం ఎస్ నంబర్ 91 ఎస్ డబ్ల్యూ సివి తేదీ 20-12-2024 ద్వారా ఒక స్థిరమైన కాలం పరిమాణంతో ప్రామాణిక నిర్వహణ విధానాలను జారీ చేయడం జరిగింది దీనికి సంబంధించి అభ్యంతరాలు స్వీకరించడానికి అనేక కుల సంఘాల ప్రతినిధులు కాలం పొడిగించమని విజ్ఞప్తి మేరకు గతంలో ఇచ్చిన గడువును డిసెంబర్ 31 నుండి జనవరి ఏడో తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ జారీ చేసింది కావున అభ్యంతరాలు స్వీకరించడానికి గడుపుతున్నట్లు సత్యసాయి జిల్లా జిల్లా షెడ్యూల్ కులాలు సంక్షేమ మరియు సాధికారత అధికారి శివరంగ ప్రసాద్ తెలియజేశారు ప్రజలు అభ్యంతరాలు ఉంటే స్వీకరించుటకు డిసెంబర్ 26 నుండి జనవరి 7 వరకు, స్వీకరించిన అభ్యంతరాలను ఆన్లైన్లో మరియు డేటా యొక్క ధ్రువీకరణకు డిసెంబర్ 26 నుండి జనవరి 11 వరకు, గ్రామ , వార్డ్ సచివాలయాల్లో తుది కులాల సర్వే డేటా ప్రచురణ కొరకు జనవరి 17 వరకు ఉంటుందని ప్రకటనలో తెలియజేశారు.

## ప్రవీణ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదానం..



పరిగి మేజర్ న్యూస్:పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ యువనాయకులు ప్రవీణ్ రెడ్డి పుట్టినరోజును అభిమానులతో కలిసి మంగళవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు అధికారులు పలువురు ప్రముఖులు ప్రవీణ్ రెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తాజాగా పుట్టినరోజు నేపథ్యంలో ఆయన అభిమానులు 42మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రక్తదాత ఒక ప్రాణదాత అన్నారు. ఈ కార్యక్రమంలో సోమప్ప నారాయణరెడ్డి ఆదిశేషరెడ్డి ఆకులప్ప రాజు జూలా రెడ్డి హేమంత్ వెంకటేష్ మారుతి మురళి రాజా పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ

## – బోగస్ అటెండెన్స్ తో రోజుకు రూ.2500 అవినీతి సంపాదన – వార్డెన్‌పై ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ ఫైర్

**అగళి మేజర్ న్యూస్:** స్థానిక మోడల్ స్కూల్ బాలికల హాస్టలను మంగళవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న వసతులను పరిశీలించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని వంటశాలను సందర్శించి మెనూ పరిశీలించారు. అనంతరం హాస్టల్లోని అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు కన్నా అదనంగా 50 మంది కి అటెండెన్స్ వేసినట్లు గుర్తించారు. రోజుకు ఒక విద్యార్థినికి భోజనానికి 48 రూపాయల 50 పైసలు వస్తున్నదని ఈ లెక్కన రోజుకు 50 మందికి సుమారు 2500 రూపాయలు అవినీతి సొమ్మును కాజేస్తున్నట్లు వార్డెన్ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ హాస్టల్లో ఆ 50 మంది విద్యార్థినీలు ఉన్నట్లు అటెండెన్స్ వేశారు కదా బయట ఉన్న ఆ విద్యార్థినీలకు ఏదైనా జరగరానిది జరిగితే ఎవరిది బాధ్యత అని ప్రిన్సిపాల్ జాఫర్ ను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నిలదీశారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ



గుండుమల తిప్పేస్వామి మధ్యాహ్న భోజనాన్ని రుచిచూశారు. బాలికలు బాగా చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని వారు సూచించారు. హాస్టల్లో విద్యార్థినీల రోజు నమోదు చేస్తున్న బోగస్ అటెండెన్స్ పై క్షుణ్ణంగా పరిశీలించి విచారణ జరిపి వార్డెన్ పై శాఖా పరమైన చర్యలు తీసుకొనుటకు జిల్లా కలెక్టర్లకు నివేదికలు పంపాలని ఎంఈఓ శ్రీనివాస్ భాస్కర్ కు వారు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కుమారస్వామి, జెడ్పిటిసి ఉమేష్ , క్లస్టర్ ఇంచార్జ్ శివన్న, మాజీ సర్పంచ్ రవికుమార్, షౌకత్,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ రమేష్, మంజునాథ్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# 2వ రోజు కొనసాగిన కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుధ్య పరీక్షలు

## – ఎస్పీ పి.జగదీష్ స్వీయ పర్యవేక్షణలో పారదర్శకంగా పీఎంటీ, పీఈటీ పరీక్షలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని నీలం సంజీవరెడ్డి మైదానంలో 2 వ రోజు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుధ్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్వీయ పర్యవేక్షణలో పారదర్శకంగా PMT, PET పరీక్షలు కొనసాగాయి. సిసికెమేరాల పర్యవేక్షణలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పకడ్బంధీగా ఈ పరీక్షలు జరిగాయి. ఈరోజు తెల్లవారుజామునే అభ్యర్థులు స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానం చేరుకున్నారు. అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించారు. ఆతర్వాత... బయోమెట్రిక్ తీసుకున్నారు. తదనంతరం ఎత్తు, చాతీ వంటి ఫిజికల్ మెజర్ మెంట్స్ నిర్వహించారు. అనంతరం ...పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. దేహ దారుధ్య పరీక్షల దగ్గర ఎక్కడ కూడా ఎలాంటి పొరపాట్లకు తావు



లేకుండా ఆధునిక ఆర్ ఎఫ్ఐడి కంప్యూటరైజ్డ్ టెక్నాలజితో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ ప్రక్రియ యావత్తు పారదర్శకంగా జరిగేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించారు. జిల్లా ఎస్పీ అక్కడే ఉంటూ స్వీయ పర్యవేక్షణ చేశారు. ఎదైనా సమస్యల పై అప్పీల్ చేసుకునే వారు రిక్విజేసేన్ రాసి



ఇచ్చి జనవరి 17వ తేదిన అప్పీలుకు రావాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా (ఏ ఆర్), పలువురు డీఎస్పీలు, సిఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐ లు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, ఐటి కోర్ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాసుపత్రిలో ఘరానా మోసంపై పోలీసులకు ఫిర్యాదు..

## – ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు



సూర్య ఎఫెక్ట్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ వార్డులో గత కొద్ది రోజుల నుంచి జరుగుతున్న ఘరానా మోసంపై ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వర రావు స్పందించారు.'సూర్య దినపత్రిక' లో ప్రచురితమైన కథనంతో అధికారులలో చలనం వచ్చింది. ఈ అంశానికి సంబంధించి త్రిష కమిటీ సభ్యులను నియమించి వారి నివేదికల ఆధారంగా నగర పరిధిలో ఉన్న టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఈ అంశానికి సంబంధించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే అంశానికి సంబంధించి ఏవైనా సంఘటనలు చోటు చేసుకుంటే కామ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అందించే అన్ని సేవలను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. వేలకు వేలు ప్రభుత్వం నుంచి డబ్బులు పడతాయని ప్రగల్బాలు పలికే వారి మాటలను ఎలాంటి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని తెలిపారు. కేవలం తమ స్వార్థం కోసం అమాయకమైన ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని వారు చోరీలకు పాల్పడుతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలను తాము ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వీటికి సంబంధించి ఆయా శాఖల వారిని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించామన్నారు.

# ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కు సంబంధించి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరిం చడం జరిగింది. మొదటగా ఎమ్మెల్యే రాక సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సందర్భంగానే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాం క్షలు తెలియజేశారు. సందర్భంగా ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి కి అత్యధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తారని భక్తులకు అసౌకర్యాలు కలయకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. అంతేకాకుండా గతంలో కంటే మరింత వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తామని, ఆ స్వామి వారి ఆశీ స్సులు, దీవెనలు ప్రజలందరిపై ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులుఏవీ నరసింహాచార్యులు, ఏవి పార్థసారథి ఆచార్యులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



# సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ...

## - పత్రిక యాజమాన్యం, పాత్రికేయులకు అభినందనలు...

రామగిరి మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆవిష్కరించారు. క్యాలెండర్ ను ఆవిష్కరించడంతోపాటు పత్రిక యాజమాన్యం ,ఆర్ఎం లక్ష్మీనారాయణ, పాత్రికేయులకు అభినందనలు తెలిపారు. సూర్య పత్రిక ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలను మరింత లోతుగా తీసుకెళ్లి ప్రజలతో మమేకమై పని చేస్తోందని ఆమె ప్రశంసించారు. అలాగే మండలంలోని టిడిపి నాయకులూ కూడా సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామగిరి సూర్య పాత్రికేయుడు మధుసూదన్ గౌడ్, మండల టిడిపి నాయకులు మండల కన్వీనర్ సుధాకర్ ,టీడీపీ ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మారుతీ ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు ఎల్ శ్రీధర్ నాయడు, టిడిపి సీనియర్ నాయకుడు జయచంద్ర నాయుడు, నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు ,కుంటిమద్ది రఘురాములయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

## – జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో జిల్లాలోని రైతులు, శ్రామికులు, కర్షకులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, పిల్లలు, విద్యార్థులు, తదితర అన్ని వర్గాల ప్రజలు ఆయు:రారోగ్య, సుఖశాంతులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలు ఎంచుకుని అభివృద్ధిపథాన నడావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలు ప్రశాంతంగా జీవించాలని... ప్రజలకు ఏ కష్టం, ఇబ్బంది వచ్చినా మీ వెంటే ఉంటామన్నారు. ప్రజలు కూడా పోలీసుశాఖతో సహకరించాలని కోరారు.

# విద్యార్థి పోరాటాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ ప్రభుత్వ బాలుర బిసి వసతి గృహం నందు ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ చేసిన ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు నందు హరున్ రషీద్ మాట్లాడుతూ 1970లో కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ 54 సంవత్సరాలు పూర్తి చేసుకుని నేటితో 55వ వసంతంలోకి అడుగు పెడుతుందని తెలిపారు. ఈ 55 ఏళ్ల ప్రస్థానంలో అనేక త్యాగాలు, అనేక పోరాటాలతో ఈ దేశ పోరాట చరిత్రలో తన గూర్చి సువర్ణ అక్షరాలతో లిఖించగలిగిందన్నారు. దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానివ్వనని చెప్పి తన ప్రాణాలను దేశం కోసం తృణ ప్రాయంగా అర్పించిన 8వ తరగతి విద్యార్థి నిరంజన్ తాలూక్ దార్



స్ఫూర్తితో నేటికీ అలుపెరుగని పోరాటాలు సాగిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో స్కాలర్ షిప్స్ సాధన, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు కోసం, సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పన కోసం ఎన్నో పోరాటాలు చేసి వాటిని సాధించుకోగలిగామని తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపై 55వ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తితో పోరాటాలు రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉరవకొండ మండల అధ్యక్ష కార్యదర్శులు నందు, హరూన్ రషీద్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐవైఎఫ్ జిల్లా 20వ మహాసభను జయప్రదం చేయండి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం స్థానిక బిటి పకిరప్ప భవనంలో ఏఐవైఎఫ్ నాయకుల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్ర స్వామి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీకృష్ణ, ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి నందకిషోర్, అధ్యక్షుడు ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయదుర్గం పట్టణంలో ఈ నెల 7న జరిగే ఏఐవైఎఫ్ జిల్లా 20వ మహాసభను జయప్రదం చేయాలన్నారు. అనంతరం ఏఐవైఎఫ్ నూతన కమిటీ అధ్యక్షులుగా యశ్వంత్, ఉపాధ్యక్షులుగా వెంకీ, అరవింద్, ప్రధాన కార్యదర్శిగా ఎన్ వేణుగోపాల్, సహాయ కార్యదర్శిలుగా పునీత్ కుమార్, సాయికుమార్, భార్గవ్ కుమార్లు, 14మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



## ఎస్సీ కుల గణన సవరణ గడువు పొడిగించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ కుల గణన జాబితా సవరణ గడువును పొడిగించేలా ప్రభుత్వానికి లేఖ రాయాలని జిల్లా కలెక్టర్ ను ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిసి అర్ దాస్ కోరారు. మంగళవారం ఆయన కక్కలపల్లి కాలనీ నం 1,2 3 పిల్లగుండ్ల కాలనీ , నందమూరు నగర్ లో, అక్కంపల్లి సచివాలయాలను సందర్శించి ఎస్సీ కుల గణన వివరాలను పరిశీలించి,, పొరపాటులను సరి చేశారు. ఇప్పటివరకు 34 గ్రామ సచివాలయాల్లో తాను ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి కుల గణన జాబితాను పరిశీలించానని తెలిపారు. గడువు పొడిగిస్తే మరిన్ని సచివాలయాల్లో పరిశీలిస్తామని తెలిపారు.

**రాచానుపల్లిలో పౌర హక్కుల దినోత్సవం :** అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కమ్యూనిటీ హాలులో తహసీల్దార్ మోహన్ కుమార్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ ఐ రాంబాబు, డివిఎంసి సభ్యులు బిసిఆర్ దాస్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహా సిల్దార్ మోహన్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ కాలనీ వాసులకు పౌర హక్కుల పై అవగాహన కల్పించారు. చట్టాలు, హక్కులు, వివక్షకు, దాడులకు, అత్యాచారాలకు గురైనప్పుడు, ఎలా ప్రభుత్వ అధికారులు ఆశ్రయించాలి... సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలి అంశాలను వివరించారు. సమస్యలు వచ్చినప్పుడు ప్రజలు దళారుల వద్దకు వెళ్లకుండా నేరుగా అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశం లో మండల ఆర్ ఐ సందీప్, ఉప సర్పంచ్ వరలక్ష్మి, సుబ్రమణ్యం, నాగేంద్ర, శ్రీకాంత్, మధు, సుదర్శన్ పాల్గొన్నారు.



## 24గంటల ఉచిత వైద్యం అందించాలని

### ఎమ్మెల్యే శ్రావణికి వినతి పత్రం అందించిన బిజేపి నాయకులు

**యల్లనూరు,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యశాలలో 24గంటల ఉచిత వైద్యం అందించాలని బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి వినతి పత్రం అందించారు.శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత్రమే వున్నాయని తెలియజేశారు. వాటిని ప్రతి మండలంలోను రెండు సెంటర్లు వుండేలా ఏర్పాటు చేయాలని తెలియజేశారు.ప్రతి పీహెచ్ సీ లోను ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలని కోరారు.

నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ వైద్యశాలలో 24 గంటలు వైద్య చికిత్సలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ప్రతి మండలంలోను 40 పడకల ఆసుపత్రులాగా తీర్చిదిద్దాలని అన్నారు. గర్భిణీ మహిళలకు,పాము కాటు,కుక్క కాటుకు వెంటనే వైద్య చికిత్సలు అందుబాటులో ఉంచాలని బిజేపి పార్టీ నాయకులు ఎమ్మెల్యే శ్రావణికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మానవాతి వెంకటయ్య, నార్పల మండల అధ్యక్షుడు కమ్మరి కాశీ విశ్వనాథ్, పుట్లూరు మండలం ఉపాధ్యక్షుడు రామిరెడ్డి నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుపేంద్ర రెడ్డి, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప, బ్రహ్మయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి : డిప్యూటీ తహశీల్దార్



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తాసిల్దార్ మరియు ఎస్ఐ కృష్ణమూర్తి సూచించారు గూనిపల్లి గ్రామంలో అంబేద్కర్ కాలనీ నందు మంగళవారం జరిగిన సివిల్ రైస్ డే కార్యక్రమం లో వారు మాట్లాడుతూ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిస్తే చట్టప్రకారం శిక్ష పడుతుందన్నారు. రెండు గ్లాసుల పద్ధతి, బాల్య వివాహాలు, బాంటెడ్ లేబర్, అందరికీ విద్య యువత చెడు మార్గాలు ,ఎస్సీ ఎస్టీ చట్టాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు, డప్పు కళాకారులు, రెవిన్యూ సర్వీసులు డయల్ 100 ,108 అంబులెన్స్, 104 అంబులెన్స్ సైబర్ మోసాలు, గుడిలో దేవాలయాల్లో ప్రవేశించకుండా అడ్డుకోకూడదని, హోటల్ ప్రవేశాలు ఆంక్షలు,సెలూన్ షాపుల్లో అనుమతించకుండా ఉండడం నేరమని అవగాహన కల్పించారు. అగ్రకులాల వారు ఎవరైనా ఇబ్బందులు గురిచేస్తే ఎస్సీ ఎస్టీలకు వారు అభ్యంతరములు తెలియపరిస్తే ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ ఆఫ్ యాక్ట్ 1955 మేరకు ఆరు నెలలు జైలు శిక్ష 500 జరిమానా విధించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడి టీచర్లు ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## పండగలా పింఛన్ల పంపిణీ



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల పరిధి లోని చంద్రబాబు నాయుడు కాలనీలో ఒక రోజు ముందే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం తో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గం శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ జన్మదిన వేడుకలు ఒకరోజు ముందే పింఛన్లదారుల సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేసి ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కార్యక్రమం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు ఒక్కరోజు ముందే పంపిణీ చేయడం తో పాటు ఆ పేదల సమక్షంలోని కేక్ కట్ చేసి కందికుంట వెంకటప్రసాద్ ముందస్తు జన్మదిన సంబరాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ, సర్పంచ్ భర్త బుగిడే చంద్ర, క్లస్టర్ ఇంచార్జి మల్లికార్జున, జనసేన మండల కన్వీనర్ కెవి రమణ, పెద్దారెడ్డి తిమ్మరాజు, రెడ్డి రాయల్, మస్తాన్ పంచాయతీ సెక్రెటరీ ఆంజనేయులు, వీఆర్వో నజీర్, టెక్నికల్ అసిస్టెంట్ లోకేష్,సురేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటలకు

# గిట్టుబాటు ధర కల్పనకు ప్రభుత్వం కృషి

**- అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**

**- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , శింగనమల శాసనసభ్యురా లు బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పంటకు గిట్టుబాటు ధర అందించి వారిని సంతోషంగా ఉంచడం కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్థానిక సమస్యలను వినడం, అధికారులతో చర్చించి పరిష్కారం చూపడమే మా పని అన్నారు. 2014-2019 నాటి చంద్రబాబు పాలనలో స్వర్ణయుగం రాజ్యమేలిందని, రైతులకు బిందు సేద్యం, స్ప్రింకర్లు 90 % సబ్సిడీతో ట్రాక్టర్లు 50% సబ్సిడీతో అందజేశామని సూక్ష్మ పోషక ఎరువులు నవధాన్యాలను ఉచితంగా అందజేసి, ప్రతి రైతు కుటుంబాలను ఆదుకున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఇకపై కూడా డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లు, ట్రాక్టర్లను అందించే దిశగా కృషి చేస్తామన్నారు. డ్రోన్ సాంకేతికత ద్వారా పంటలపై రసాయన మందులు పిచికారి చేసే విధానం, తైవాన్ పంపుల ఉపయోగం వంటి వాటిని పరిశీలించి, సబ్సిడీ ద్వారా రైతులకు అందించేలా చర్యలు



తీసుకుంటామని మాటిస్తున్నామన్నారు. రైతన్నల మేలుకోసం మా కూటమి ఎల్లప్పుడూ మీతో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు దాసరి సునీత ,జిల్లా వ్యవసాయధికారిని ఉమామహేశరమ్మ , కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మల్లీశ్వరి ,వ్యవసాయశాఖ ఏ డి రవి , పశుసం వర్ధక శాఖ ఏ డి రత్నకుమార్ , పట్టుపరిశ్రమశాఖ ఏ డి ఆంజనేయులు తహసీల్దార్ పుణ్యవతి , మండల అభివృద్ధి అధికారి సాల్మన్ ఉద్యానశాఖ అధికారిని శైలజ ,మండల కన్వీనర్ శ్రీ అశోక్ ,కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## రహమత్ నగర్‌లో పింఛన్లు పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వంలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను ప్రతినెల ఒకటో తేదీ లోపే అందిస్తుండడం శుభపరిణామం అని జనసేన నాయకులు విజయ్ రాయల్ అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ సూచనల మేరకు విజయ్ రాయల్ రహమత్ నగర్ లో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి నాయకులు రహమత్ బి, అంజి తో కలిసి ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలకు పింఛన్లను స్వయంగా అందించారు.

## కక్కలపల్లి పంచాయతీలో 98శాతం పింఛన్ల పంపిణీ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి పంచాయితీలో ఫించన్ల పంపిణి ఉదయం 6 గంటల నుంచి పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు ఫించన్ దారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణి చేశారు. పంచాయితీలోని మిట్ట పార్వతమ్మ అనే మహిళకు ఆమె భర్త చనిపోవడంతో స్పౌజ్ ఫించన్ మంజూరు కావడంతో స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గార్లదిన్నె క్రిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి హిదయతూల్లా ఫించన్ సొమ్ము రూ. 4వేలును పార్వతమ్మకు అందచేశారు. కక్కలపల్లి పంచాయితీలో దాదాపు 98శాతం తొలి రోజే పంపిణి పూర్తి చేసినట్లు పంచాయితీ కార్యదర్శి తెలిపారు.

## గుమ్మేపల్లిలో పింఛన్ల పంపిణీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో సర్పంచ్ దేగల లలితమ్మ,అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఫించన్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశానుసారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ,అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సూచన మేరకు ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పై ఆధారపడి జీవనం సాగిస్తున్న వృద్ధులు,వికలాంగులు,ఫించన్లదారులకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు వారికి పెన్షన్లను ఒకరోజు ముందుగా నూతన సంవత్సరం సందర్భంగా లబ్ధిదారుల ఇంటివద్ద పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి నాగరాజు, నవీన్ కుమార్, దేగల కిరణ్ ,దేగల హరీష్, దేగల లక్షుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి అసైన్మెంట్ భూమి కేటాయింపుపై ఫిర్యాదు..

**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** తాడిమరి మండల కేంద్రంలో పనిచేసిన గ్రామ రెవెన్యూ అధికారి భార్య పేరు భార్య పేరు మీదుగా ప్రభుత్వం తాడిమర్రి లో ఉన్న సర్వే నెంబర్ 321 నందు విస్తీర్ణం 2.30 గల భూమిని ఎలాంటి కమిటీ కేటాయింపులు లేకుండా ప్రభుత్వ భూమిని మంజూరు చేశారని. ఈ ప్రభుత్వ భూమిని రోడ్డు వెడల్పులో భాగంగా ఇల్లు కోల్పోయిన నిర్వాసితులుకు ఈ భూమిని పిల్ల కోసం కేటాయించాలని అందులో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల కోసం స్థలాలు కేటాయించాలని టివిప్పియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష మంగళవారం నాడు తాసిల్దార్ భాస్కర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. అలాగే రిటైర్డ్ ఓ ప్రభుత్వ గ్రామ రెవెన్యూ సహాయకుడు భార్య ఇద్దరు పిల్ల మగ పిల్లలు ఒక కూతురు ఉండగా అతను ప్రభుత్వ ఉద్యోగి అయివుండి అతని బార్య పేరిట ఒంటరి మహిళ పింఛను ఐడి నెంబర్12500037160 అది గత కొన్ని సంవత్సరాలుగా తీసుకుంటుండడం తాజాగా ఈ పెన్షన్ అనంతపూర్ రూరల్ ఏరియాలోని తాను కొత్తగా నిర్మాణం చేసుకున్న ఇంటి అడ్రస్ ఉప్పరపల్లి పంచాయతీకి మార్చుకోవడం . దీనిపై విచారణ చేసి రికవరీ ఆదేశించాలి అని ఎంపిడిఓ రంగారావుకు పిర్యాదు చేశారు . పక్కిరారెడ్డి ఎర్రమల భాస్కర్ గౌడ్, మురళి గౌడ్, వినోద్ కుమార్ , రంగయ్య, నిచ్చెన మెట్ల గంగాధర పాల్గొన్నారు.



## మండల వడ్డెర్ల సంఘం అధ్యక్షుడిగా ఆదినారాయణ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** వడ్డెర్ల సంఘం రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ళ మురళి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మండల వడ్డెర్ల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల వడ్డెర్ల సంఘం గౌరవ అధ్యక్షులుగా మంజుల వెంకటేష్, అధ్యక్షుడిగా ఆదినారాయణ, ఉపాధ్యక్షుడిగా ఎం రమణ, ప్రధాన కార్యదర్శిగా శివ, కోశాధికారిగా నరేంద్రలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవల మురళి మాట్లాడుతూ వడ్డెర్ల అభివృద్ధి సంక్షేమం చైతన్య పరచడానికి ఉమ్మడి జిల్లాలలోని 63 మండలాలలో నూతన కమిటీ లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. చేతి వృత్తి పై ఆధారపడి దుర్భర జీవనం సాగిస్తున్న వడ్డెర్ల సంక్షేమం కోసం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యం లోని ప్రభుత్వం చేయూతనిస్తుంది. వడ్డెర్ల ఆర్థిక అభివృద్ధి కోసం పనిముట్లు, యంత్రాల



కొనుగోలు నిమిత్తం 8870 కోట్ల రూపాయలు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వడ్డెర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ

**మడకశిర, మేజర్ న్యూస్ :** ఎన్టిఆర్ భరోసా పెంచన్ల పంపిణి కార్యక్రమం తెదేపా నాయకులు పండుగ వాతావరణంలో చేపట్టారు. స్థానిక పట్టణం లోని మంగళవారం 16,17 వ వార్డు పరిధిలోని మారుతీ నగర్, బేల్దారు కాలనీ మరియు నాగన్న కుంట, సీసీ బండలో తెదేపా నాయకులు మరియు .సచివాలయ సిబ్బంది కలిసి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రకారం మూడు వేల రూపాయల నుండి నాలుగు వేలకు పింఛన్ లను పెంచుతామని హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే నాలుగు వేల రూపాయలకు పెంచి తమను ఆదుకున్నదని వారు హర్షం వ్యక్తం చేశారు.ఒక రోజు ముందుగానే పింఛన్ లను అందించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు వార్డు పెన్షన్



దారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రామాంజినేయులు, సచివాలయం సిబ్బంది గిరి, ఓబులేష్,బుతే గౌడ్, మెప్మా ఆర్పిలు శకుంతలమ్మా, అఖిలమ్మ, వృద్దులు, వితంతువులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి – కృష్ణ నదుల అనుసంధానాన్ని స్వాగతిస్తున్నాం

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఏపీ సీఎం చంద్రబాబు ప్రతిపాదించిన నదుల అనుసంధానాన్ని సిపిఐ స్వాగతిస్తుందని, అయితే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కాకుండా ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రైవేట్ భాగస్వాములను పిలవడం సరైనది కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, జిల్లా కార్యదర్శి సి జాఫర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి జగదీష్ మాట్లాడుతూ గోదావరి నుంచి కృష్ణ, కృష్ణ నుంచి బొల్లాపల్లి, బొల్లాపల్లి నుంచి బనకచర్లకు కూడా గోదావరి జలాలను తరలించడం జరుగుతుందని సీఎం తెలియజేయడం జరిగిందన్నారు. పోలవరం నుంచి 300 టీఎంసీ గోదావరి నీటిని సీఎం ప్రతిపాదన చేస్తూ ప్రాజెక్టులకు రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. దీనికి సుమారు రూ .90 వేల కోట్లు ఖర్చు అవుతుందని చెప్పడం జరిగిందన్నారు. గోదావరి నుంచి కృష్ణ వరకు కృష్ణ నుంచి బోళ్ల పల్లి నుండి బనకచర్లకు, బనకచర్ల రిజర్వాయర్ నుంచి రాయలసీమ ప్రాంతాలలో సాగునీటి ప్రాజెక్టులకు సాగునీటిని అందించడానికి వీలు అవుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాకుండా ప్రాజెక్టు నిర్మాణానికి ప్రైవేట్ భాగస్వాములను పిలవడం సరైనది కాదన్నారు. దేశంలో ఎక్కడా కూడా నదుల



అనుసంధానంలో ప్రైవేట్ భాగస్వామ్యం లేదన్నారు. ప్రైవేట్ భాగస్వాములను ప్రోత్సహిస్తే వారు డబ్బు ధ్యేయంగా పనిచేస్తా రన్నారు. నేషనల్ రోడ్ పై టోల్ గేట్ పెట్టినట్లు నీటికి కూడా మీటర్లు పెట్టి డబ్బులు పెట్టవలసి వస్తుందన్నారు. ప్రైవేట్ భాగస్వాములు త్రాగు నీరు, సాగునీటి నిర్మాణంలో అడుగుపెడితే రైతాంగానికి, ప్రజలకు నష్టం కలుగుతుందన్నారు. ప్రైవేట్ భాగస్వా మ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనుమతించకూడదని కోరుతున్నా మన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకో వడానికి సామా న్యులకు రోజు రోజుకు కష్టతరంగా పరిస్థితులు మారుతున్నాయని, దీనిపై టిటి డి బోర్డు అధ్యయనం చేసి సామాన్య భక్తులకు సర్వదర్శనం త్వరగా జరిగేటట్లు చూడాలని కోరుతున్నాం. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు పి. నారాయణ స్వామి, సి. మల్లికార్జున, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు, నగర సహాయ కార్యదర్శి అలిపిర పాల్గొన్నారు.

## బుక్కపట్నం మండల బిజెపి అధ్యక్షుడిగా రఫీ

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పాముదుర్తి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా అధ్యక్షుడు జి ఎం శేఖర్ ఆదేశాల మేరకు మండల ఎన్నికల నిర్వహణ అధికారి కత్తి రాజా రెడ్డి , ఎన్నికల సహా నిర్వహణ అధికారి శేషాద్రి నాయుడు మరియు మాజీ మండల అధ్యక్షుడు చెన్నప్ప ఆధ్వర్యంలో మండల అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. సిద్ధరాంపురం గ్రామానికి చెందిన రఫీ ని మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా మండల కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. కొత్తచెరువు మండలానికి జరిగిన ఎన్నికలలో పెద్దినేని గంగానాయుడు ని కొత్తచెరువు మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా విశ్వకర్మ అసెంబ్లీ ఇన్చార్జ్




మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్ , గంగారం, సునీత, గంగమ్మ, మునియప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి..

### - తహశీల్దార్ దేవేంద్ర నాయక్

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దేవేంద్ర నాయక్ తెలిపారు..గ్రామ స్థాయిలో రైతుల భూమికి సంబంధించిన భూ సమస్యలు, భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్ లో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు, సరిహద్దు సమస్యలు, భూ విస్తీర్ణం లో తేడాలు, రీ సర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు, ఇతర రెవిన్యూ అంశాలపై ప్రజలు తమ యొక్క సమస్యలపై ఈ రెవెన్యూ సదస్సులలో పరిష్కరించుకోవాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం 57 రెవెన్యూ సర్వీసులను ప్రజలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతోంది, సదరు సర్వీసులను ప్రజలు గ్రామ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ సభలో భూ రిసర్వే కి సంబంధించి 6 అర్జీలు, కుల, ఆదాయ, జనన నమోదు, కుటుంబ సభ్యుల ధ్రువ పత్రాలు కొరకు 8 అర్జీలు వచ్చాయని తెలిపారు. తదుపరి రెవిన్యూ గ్రామ సదస్సుల గురువారం ధనియానిచెరువు నందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## అయ్యప్ప స్వామి పూల పల్లకి మహోత్సవం



హిందూపురం మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోనికొల్లకుంట గ్రామం నందు అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి వారి పూల పల్లకి మహోత్సవ కార్యక్రమం చేయడం జరిగింది. అయ్యప్ప భక్తులు భజనలు చేస్తూ స్వామి వారిని గ్రామంలో పూల పల్లకి పై ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు శేఖర్, అనిల్ కుమార్, కృష్ణమూర్తి, నాగరాజు గ్రామ పెద్దలు, మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## జాతీయ వాలీబాల్ జట్టు కోచ్‌గా ఇస్మాయిల్ జబివుల్లా

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాజస్థాన్లోని జైపూర్ లో జనవరి ఏడవ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి సీనియర్ వాలీబాల్ టోర్నీ లో ప్రాతినిధ్యం వహించే ఏపీ వాలీబాల్ జట్టు కోచ్ గా అనంతపురం డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ లో వాలీబాల్ కోచ్ గా వ్యవహరిస్తున్న ఇస్మాయిల్ జబీవుల్లా ను నియమించారు. రాష్ట్ర జట్టు ఎంపిక తో పాటు అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేయడంలో కోచ్ లు ప్రతిష్టాత్మకంగా వ్యవహరించాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వీసీ ఎండీ ఉత్తర్వుల మేరకు జిల్లా వాలీబాల్ కోచ్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభ

కదిరి, మేజర్ న్యూస్ : పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ కె.ఎస్. షానవాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కె.ఎస్. షానవాజ్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ కేంద్ర ఆర్థిక మంత్రిగా అందించిన సేవలు మరువలేని కొనియాడారు. దేశ ప్రధానిగా సమాచార హక్కు చట్టం దేశ పౌరులను హక్కులను కాపాడితే ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేద జీవితాలకు మార్గదర్శకం అయిందని తెలిపారు. ఆహార భద్రత చట్టం తీసుకొచ్చారని కొనియాడారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశ ప్రజలందరికీ ఆదర్శనీయమని ఆయన సేవలు చిరస్మరణీయంగా దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోతాయని కొనియాడారు. కార్యక్రమంలో మైనార్టీ అసెంబ్లీ ప్రెసిడెంట్ అల్లా బకాష్ ,జిల్లా మైనార్టీ కార్యదర్శి జైనుల్లా, పట్టణ అధ్యక్షుడు జబీబుల్లా, నాగేంద్ర ,ఎన్ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి ఫయాజ్, నాగరాజు, వినీత్, రవి, షబ్బీర్, గయాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి మోడల్ పేపర్ల వితరణ

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన మోడల్ పేపర్లను ఎన్ పి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 66 మందికి దాత రాధా రాణమ్మ , ప్రసాద్ దంపతుల సహకారంతో పంపిణీ చేయడం జరిగింది. యు.టి.ఎఫ్ ట్రెజరర్ డి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ మోడల్ పేపర్ నుంచి ప్రతి ఏడాది 70 నుంచి 80 మార్కులు ప్రశ్నలు వస్తున్నాయని, ఈ మోడల్ పేపర్ గ్రామీణ విద్యార్థుల శ్రేయస్సు కు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గత సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో యు.టి.ఎఫ్ రూపొందించిన మోడల్ పేపర్ లోని ప్రశ్నలు 80 శాతం పైగా వచ్చి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎంతో చక్కగా పరీక్ష లు రాసి ఉత్తీర్ణులు అయ్యారని, ఈ ఏడాది కూడా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించుటకు ఈ మోడల్ పేపర్లు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని వారు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు యాదవ్ మాట్లాడుతూ ఈ మెటీరియల్ను విద్యార్థులు చక్కగా ఉపయోగించుకుని మంచి మార్పులు సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు రాధా రాణమ్మ, ప్రసాద్, శ్రీ సత్య సాయి జిల్లా యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున , ఉపాధ్యాయులు రమణారెడ్డి ,రిజ్వానుల్లా ఖాన్ ,షఫీ వరలక్ష్మి, వహీదా , గోవర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే పింఛన్ దారులకు లబ్ధి

### - ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా 3వేల పింఛన్ ను నాలుగు వేలకు పెంచి పెంచన్ దారుల ను ఆదుకున్నది కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణం లోని మంగళవారం కొత్త ఎస్సి కాలనీ మరియు ఎగువ అచ్చంపల్లి తాండ, డి రామగిరి గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెంచన్ ల పంపిణి కార్యక్రమం నాయకులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో భాగంగా తొలుతగా నాయకులు వారికీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పూలమాలలు వేసి సన్మానించారు..అనంతరం వారు గడప గడపకు వెళ్లి అర్హులైన లబ్ధిదారులకు నాలుగు వేల రూపాయల నగదు ను పంపిణి చేశారు. రేపు నూతన సంవత్సరం సందర్భంగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ లను అందించిన సీఎం చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కు రుణపడి ఉంటామని పింఛన్



దారులు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మూడు వేల నుండి నాలుగు వేలకు పెంచి అర్హులైన లబ్దిదారులకు అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కన్వీనర్లు, క్లస్టర్ ఇంఛార్జి లు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల నాయకులు, టిడిపి బిజెపి జనసేనా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పింఛన్ దారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు అన్న ప్రసాదం వితరణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని మంగళవారం మధ్యాహ్నం నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సూఫీ పుణ్యక్షేత్రమైన కడప ఆస్థానే ముగ్దుముల్లాహి అమీన్ పీర్ దర్గా (కడప పెద్ద దర్గా) పదవ పీఠాధిపతి అయిన హజరత్ ఖ్వాజా సయ్యద్ షా అమీనుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేనీ చిస్తి ఉల్ ఖాద్రీ జన్మదినం సందర్భంగా ఆయన శిష్య బృందం అన్న ప్రసాదాన్ని రోగులకు అందించారు. ప్రతి ఏటా ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున అనేక సామాజిక కార్యక్రమాలను వారి శిష్య బృందం నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఇందులో భాగంగానే పేదలకు తమ వంతు అందిస్తున్నట్లు వారి శిష్య బృందం



వెల్లడించారు. ఈ సందర్భంగా 300 మంది రోగులకు అన్నప్రసాదాన్ని అందించారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - అందరికీ మంచి జరగాలని అనంత ఆకాంక్ష

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: నూతన సంవత్సరం 2025 ప్రజలందరికీ ఆనందాల సంవత్సరం కావాలని వైఎస్ఆర్సీపీ అనం తపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆకాంక్షించారు. ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 2025లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త సంవత్సరం ప్రేరణనిస్తుందని తెలిపారు.



## బ్లూ మూన్ జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే

కదిరి, మేజర్ న్యూస్: పట్టణ సమీపంలోని అనంతపురం రోడ్డులో ఉన్న జూనియర్ కళాశాల నందు మంగళవారం ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని విద్యార్థులు నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బ్లూ మోర్ విద్యాసంస్థల సెక్రటరీ శ్రీదేవి హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థుల ఔన్న త్యాన్ని, తరిగిపోతున్న మానవీయ విలువల గురించి విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. అనంతరం విద్యార్థులు సెక్రటరీ శ్రీదేవికి పూలమాలలు వేసి, దృశ్యాలువలు కప్పి సన్మానించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి , అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# బిజెపి నూతన పట్టణ అధ్యక్షురాలికి ఘన సన్మానం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు హిందూపురం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షురాలుగా నూతనంగా ఎన్నికైన 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్షురాలుగా నా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన భారతీయ జనతా పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఆర్ఓ మేడికుర్తి హరి, పట్టణ ఆర్ఓ శివప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పార్థసారథి, పార్లమెంట్ సంయోజక్ రమణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్, మాజీ



పట్టణ అధ్యక్షులు కరణం నగేష్, రూరల్ మండల అధ్యక్షులు చక్రపాణి రెడ్డి, శ్రీనివాసులు, అశోక్, రవి, అర్జున్ నాయక్, ఫక్రుద్దీ, చౌడప్ప, నాగేంద్ర, యర్రమంచి మారుతి, ప్రదీప్, రవి, రమేష్, మంజు, పాపన్న, శివప్ప, శంకరమ్మ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయి విజ్ఞాన పాఠశాలలో నూతన సంవత్సర సంబరాలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పోఠశాలలో నూతన సంవత్సర సంబరాలు జరిగాయి. ఇందులో పాఠశాల డైరెక్టర్లు ఎమ్.పి. శ్రీనివాసులు, సి. కరుణాకర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు, జి.లావణ్య రామ్ లు పాల్గొన్నారు. అలానే నూతన సంవత్సరం రోజు మనం ఎలా ఉండాలి, ఎలా నడుచుకోవాలన్న విషయాలను చక్కగా పిల్లలకు వివరించారు. ఇక 16వ శతాబ్దం లో గ్రెగోరియన్ క్యాలెండర్ను ప్రవేశపెట్టారు. క్రైస్తవ ఇంకా ఇతర దేశాల్లో కూడ కొత్త సంవత్సర దినోత్సవాన్ని జనవరి 1వ తేదిన పునరుద్ధరించారు. అలానే విద్యార్థులకు ఏదైన ఒక లక్ష్యం పెట్టుకోవాలి, ఆ లక్ష్యాన్నీ - అనుకున్న సమయంలో సాధించడానికి కావాల్సిన కృషిని, పట్టుదలను పెంపొందించుకొని విజయం దిశగ సాగాలని పాఠశాల యాజమా



న్యం వివరించ బడింది. ఇక విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కలిసి కేక్ కట్ చేసి, ఎంతో వైభవంగా సంబరాలను నిర్వహించారు.

# ఎస్సీ కుల గణన అభ్యంతరాల స్వీకరణ గడువు పొడిగింపు

**- జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ**

అనంతపురం మేజర్ న్యూస్: ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 07వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31వ తేదీతో గడువు ముగియనుండటంతో మరొక వారం రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఓపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 7వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 11వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 17వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

## పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం

నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని తలమర్ల వాండ్ల పల్లి గ్రామం ఉప్పర్లపల్లి దళితవాడలో కాలనీ వాసులతో తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో ముఖాముఖి నిర్వహించి పలు చట్టాల విధానాలు, కనీస వసతుల కల్ప నపై వారి సమస్యలు, పిల్లల విద్యా విధానం, సమాజంలో స్త్రీ పాత్ర. బాల్య వివాహ వివా హాలపై అవగాహన, అసాంఘిక కార్యక్రమాల పై నియంత పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, పోలీస్ సిబ్బంది రమణ, వీఆర్వో శ్రీనివాసులు, సిబ్బంది రవి, పతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ని ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పక్షపాతి గా ఉంటుందని తెలియజేశారు. రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వం తప్పక ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ కదిరి నాయకులు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు త్రిమూర్తి, నారాయణ, ఆదిబయన్న, పి. నారాయణ, రాజశేఖర్, చింతా నాగరాజు, సోమశేఖర్, రామమోహన్, జెఎస్ భాష, జనార్ధన్ ,చింత శ్రీనివాసులు, గంగాధర్, శ్రీనివాస్, సంపత్, అనిల్, రామాంజనేయులు, రామ్ కుమార్,వాణిశ్రీ, లావణ్య, గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.






## భాజపా మండల కమిటీ ఎన్నిక

నల్లచెరువు, మేజర్ న్యూస్ : భాజపా మండల నూతన కమిటీని భాజపా నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షుడిగా కమ్మల వేమనారాయణను ఎన్నుకున్నారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, నాకు ఈ అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు ని తెలిపారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీటి ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి మేకల నాగార్జున , జిల్లా ఉపాధ్యక్షులు డీఎల్ ఆంజనేయులు, మండల నాయకులు కేసి వెంకట నారాయణ, మాజీ మండల అధ్యక్షులు రఘునాథరెడ్డి, వై. రఘునాథ్ రెడ్డి, నరేష్, శంకరాచారి, రవీంద్ర, గణేష్ నాయక్ , ఏస్ వెంకటరమణ, నాగార్జున, బయ రెడ్డి , సూరి నారాయణ రెడ్డి, వేమయ్య, రమణ, రవి పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఆర్థిక సాయం



నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని నల్లగుట్ట వీధిలో నివాసముండే వైఎస్సార్ సీపీ కార్యకర్త సూర్యనారాయణ(45) బ్రెయిన్ స్ట్రోక్ తో తిరుపతిలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నల్లచెరువు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ మండెం రవికుమార్ రెడ్డి మృతుడు నివాసానికి వెళ్లి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కదిరి వైసీపీ సమన్వయకర్త బి.యస్. మక్బూల్ అహ్మద్ ఆదేశాలతో తక్షణ సాయంగా 10,000 వేలు అర్థిక సాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి నరసింహా రెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, గోవిందు, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన వీర మహిళల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్ సూచనల మేరకు జనసేన వీర మహిళలు సప్తగిరి సర్కిల్ జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు భద్రత పెరగడంతోపాటు మహిళ సాధికారత వైపు అడుగులు వేస్తుండడం శుభపరిణామం అన్నారు. జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ మార్గదర్శకంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా వీర మహిళలు పనిచేస్తారని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జయమ్మ, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, మంజుల, మహాలక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.





## భర్త మృతితో భార్యకు పెన్షన్ అందజేత

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలో 9వ వార్డులోని గోకుల్ లేఔట్‌లో ఉన్న ఎంకప్ప అను డయాల్సిస్ బాధితుడు నవంబర్ నెల 14న అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం స్థానిక కౌన్సిలర్ ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి అతనికి వస్తున్న ఎన్టీఆర్ పెన్షన్ కానుకను ఎంకప్ప భార్యకి కు మంజూరు చేయాలని మున్సిపల్ కమీషనర్ ద్వారా తెలియజేసి ఒక నెలలోనే వారి భార్య రామాంజమ్మకు వార్డు కౌన్సిలర్ దుర్గ, మంజుల, నవీన్ సచివాలయం సెక్రటరీ వెంకటరమణ అందజేశారు. ఈ సందర్భంగా రామాంజమ్మ వారి కుటుంబ సభ్యులు కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రెసిడెంట్ దుర్గ నవీన్, బూత్ ఇంచార్జ్ దివాకర్, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు క్యాలెండర్ ఆవిష్కరణ



**చెన్నే కొత్తపల్లి మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో శివశంకరప్ప, ఈవో ఆర్డీల అశోక్ కుమార్ నాయక్ ఆధ్వ ర్యంలో పి ఆర్ టి యు నూతన సంవ త్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్య క్షులు సాయినాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూషణప్ప, వన్నారామిరెడ్డి నారాయణస్వామి, బాలకృష్ణ, సోమేశ్వర్, మహిళా కార్యదర్శి శకుంతలమ్మ, గాయత్రి, సరస్వతి, ఎమ్మార్సీ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## పుర నియోజకవర్గ ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

### టిడిపి నాయకుడు పల్లా లక్ష్మి కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం నియోజకవర్గం ప్రజలందరికీ ముదిరెడ్డిపల్లి కి చెందిన టిడిపి నాయకులు పల్లా లక్ష్మీ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధికారులు, అనధికారులు, చేనేత కార్మికులు, ప్రతి ఒక్కరూ ఆయు ఆరోగ్యాలతో, పచ్చని పాడిపంటలతో, శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని అలాగే విద్యార్థిని విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి మంచి విద్యతో ముందుకు సాగాలని కోరారు.

## 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

### – డిసీసీ అధ్యక్షుడు ఇనయతుల్లా



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం నియోజకవర్గం ప్రజలందరికీ డిసిసి అధ్యక్షులు ఇనయ్‌తుల్లా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజ కవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అధికారులు, అనధికారులు, ప్రతి ఒక్కరూ ఆయు ఆరోగ్యాలతో, పచ్చని పాడిపంటలతో, శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని అలాగే విద్యార్థిని, విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి మంచి విద్యతో ముందుకు సాగాలని కోరారు.

### ఎమ్మెల్యే కందికుంట సమక్షంలో టీడీపీలో చేరిన

# నల్లచెరువు వైసిపి కన్వీనర్

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో మంగళ వారం నల్లచెరువు మండలం వైసిపి కన్వీనర్ బట్టి హైదర్ వలీ ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పార్టీలో చేరిన కన్వీనర్ కు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నల్లచెరువు టిడిపి మండల కన్వీనర్ రాజశేఖర్, టిడిపి నాయకులు శివారెడ్డి, మాబు సాబ్, అంజినప్ప ,వేణు, నాసు నరసింహులు, గంగులప్ప ,మౌలాలి, రాంప్రసాద్, సుబహన్, తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

### – సీఐ కౌలుట్లయ్య



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ ప్రజలకు శింగనమల సీఐ కౌలుట్లయ్య 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో శింగనమల నియోజకవర్గంలోని రైతులు, శ్రామికులు, కర్షకులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, పిల్లలు, విద్యార్థులు, తదితర అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యలతో, సుఖశాంతులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలు ఎంచుకుని అభివృద్ధిపథాన నడావాలని పిలుపునిచ్చారు. శింగనమల, గార్లదిన్నె, నార్పల మండలాలోని ప్రజలు ప్రశాంతంగా జీవించాలని, ప్రజలకు ఏ కష్టం,ఏ ఇబ్బంది వచ్చినా మీ వెంటే మేము ఉంటామన్నారు. ప్రజలు కూడా పోలీసుశాఖతో సహకరించాలని కోరారు.

## బేకరీల్లో లీగల్ మెట్రాలజీ సీఐ ఆకస్మిక తనిఖీలు

### – 4 బేకరీలకు రూ. 15 వేల వంతున అపరాధ రుసుం

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంలోని పలు బేకరీల్లో గుంతకల్లు లీగల్ మెట్రాలజీ సీఐ వైజీ శంకర్ మంగళవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 4 బేకరీల్లో కేజీకి 240 నుండి 450 గ్రాములు , రెండు కేజీల కేకులకు గాను 200 గ్రాములు నుండి 700 గ్రాముల దాకా బరువు తగ్గినట్లు తనిఖీల్లో బహిర్గతం కావడంతో ఆయా బేకరీలు ఒక్కొక్క దానికి రూ.15 వేల వంతున ఆయన ఫైన్ వేశారు. పట్టణంలోని బెంగళూరు అయ్యంగార్ బేకరీ, వీఏ బజార్ కింద ఉన్న బెంగళూరు బేకరీ, సిద్దేశ్వర స్వీట్ కేక్ హౌస్ తదితర బేకరీలలో కేక్ బరువును పరిశీలించి తూకాలు తక్కువ ఉన్నట్లు ఆయన గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా తక్కువతూకాలు ఉండడంతో ఒక్కొక్క బేకరీకి 15 వేల వంతున ఆన్లైన్ ద్వారా అపరాధరుసుం కట్టించారు. కొనుగోలు చేసే సమయంలో తూకం వేయించి చూసుకొని కొనుగోలు చేయాలని ఆయన వినియోగదారులకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా కొలతల్లో, తూకాల్లో మోసం చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇదే తంతు పునరావృతం అయితే సహించేది లేదని, అపరాధ రుసుం తో పాటు షాపులు సీజ్ చేస్తామని. ఆయన ఆయా బేకరీ యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు.



## పురం నియోజకవర్గ ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

### – వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం నియోజకవర్గం ప్రజలందరికీ వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దీపికా వేణు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధికారులు, అనధికారులు, అందరూ ఆయు ఆరోగ్యాలతో, పచ్చని పాడిపంటలతో, శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని అలాగే విద్యార్థిని, విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి మంచి విద్యతో ముందుకు సాగాలని కోరారు.